Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :109 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | గురువారం 07 ఆగస్టు 2025 | పేజీలు :12 | వేల రూ5 /-


# అరెస్ట్ చేస్తారా...

**హైదరాబాద్, ఆగస్టు 6:**కేసీఆర్‌ను హింసించడానికే కాళేశ్వరం రిపోర్టు పేరుతో కుట్ర చేస్తున్నారని హరీష్ రావు అనుమానిస్తున్నారు. అరెస్టులు ఉండవచ్చని భయపడవద్దని కేసీఆర్ తన పార్టీ నేతలకు కూడా ధైర్యం చెబుతున్నారు. కాళేశ్వరం రిపోర్టులో ఉన్న సీరియస్ నెస్.. కేసీఆర్ పాత్ర గురించి విస్పష్టంగా చెప్పిన వైనం చూస్తే.. అసెంబ్లీలో చర్చల తర్వాత క్రిమినల్ చర్యలకు సిఫారసు చేసే అవకాశం ఉంది. అదే జరిగిదే ఏ 1గా కేసీఆర్ ఉంటారు. తప్పనిసరిగా అరెస్టు చేయక తప్పదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహాలు సిద్ధం చేసుకుంటుందన్నదే ఇప్పుడు అసలు కీలకం.కేసీఆర్ ఉద్యమనాయకుడు. తెలంగాణ ప్రజలందర్నీ కదిలించి స్వరాష్ట్రం దిశగా అందరూ రోడ్డెక్కే పరిస్థితి కల్పించారు. తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నా కేసీఆర్ రాష్ట్రంలో దిగ్గజ నేత. అయితే ఆయనను అరెస్టు చేస్తే ప్రజల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందన్నది మాత్రం ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసినప్పుడు సామాన్య ప్రజలు ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బీఆర్ఎస్ నేతలు కూడా పట్టించుకోలేదు. మరి కేసీఆర్ ను అరెస్టు చేస్తే ఎలా స్పందిస్తారన్నది బీఆర్ఎస్ నేతలకూ అంతు చిక్కడం లేదు.రాజకీయ నేతల అరెస్టులను



ప్రజలు రెండు రకాలుగా చూస్తారు. ఒకటి నిజంగా అవినీతి లేదా తప్పు చేసి జైలుకెళ్లడం, రెండు కక్ష పూరితంగా అరెస్టు చేయడం. ఏపీలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ఎలాంటి విచారణ ప్రక్రియ లేకుండా.. తప్పు ఏం చేశారో చెప్పకుండా రాత్రికి రాత్రి అరెస్టు చేశారు. ఉద్దేశపూర్వకంగా జైల్లో పెట్టారు. ఈ విషయాలను ప్రజలు నమ్మారు. అందుకే ప్రజల నుంచి రియాక్షన్ వచ్చింది. కానీ కేసీఆర్ విషయంలో రేవంత్ సర్కార్ అలా చేయడం లేదు. ఆయన కాళేశ్వరం ద్వారా తెలంగాణ ప్రజల ఆస్తుల్ని దోచుకున్నారని ప్రజల ముందు పెడుతున్నారు. విస్తృత చర్చ చేస్తున్నారు. అరెస్టులు ఖాయమన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల %ా%కేసీఆర్ ను అరెస్టు చేసినప్పుడు అనుకున్నదేగా అని చాలా మంది సైలెంట్ అయిపోయే అవకాశం ఉంది. రియాక్షన్ కనిపించదుబీఆర్ఎస్ పార్టీకి సానుభూతి వస్తుందా లేదా అన్న విషయమే కీలకం. ఇక్కడ రాదు అని చెప్పడానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు విపక్ష నేతల్ని వేధించడమే దీనికి కారణం. రేవంత్ రెడ్డిని ఎన్ని సార్లు జైళ్లలో పెట్టారో చెప్పాల్సిన పని లేదు. ఆయన కుమార్తె పెళ్లికి కూడా కొన్ని గంటల పాటే వచ్చి వెళ్లాల్సి వచ్చింది. ఆ తర్వాత డ్రోన్ కేసులో అరెస్టు చేసి కరుడు గట్టిన నేరస్తుల మధ్య పెట్టారని కూడా వాపోయారు. ఇక బండి సంజయ్ కు ఓ ప్రశ్నాపత్నం వాట్సాప్ ఫార్వార్డ్ ను చూపించి అరెస్టు చేశారు. ఇవన్నీ ప్రజల మైండ్ లో ఉన్నాయి. చేసిన వాటికి ప్రతిఫలంగానే జరుగుతున్నాయని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. ఇలా అనుకుంటే కేసీఆర్ అరెస్టు బీఆర్ఎస్ ఉనికి ప్రమాదం తెచ్చి పెడుతుందన్న ఆందోళన ఆ పార్టీ క్యాడర్ లో ఉంది.కేసీఆర్ వయసు, ఆరోగ్యం కారణంగా అరెస్టు చేయడం అనేది మంచి నిర్ణయం కాకపోవచ్చని ప్రభుత్వం భావిస్తే%ా% అరెస్టు చేయకుండానే విచారణ చేసే అవకాశం ఉంది. అదే చేస్తే.. రేవంత్ రెడ్డి మంచితనంపైనే ప్రజల్లో ఎక్కువ చర్చ జరుగుతుంది.

# బీసీ బిల్లు ఆమోదం కోసం పోరాటం...

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:**గాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని వివరించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్త కులగణన అవసరమని వచ్చిన డిమాండ్‌ను గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, తెలంగాణలో చరిత్రాత్మకంగా కులగణనను విజయవంతంగా నిర్వహించామని, దాని ఆధారంగా విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించినట్లు తెలిపారు. ఈ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, దీనిని త్వరగా ఆమోదించాలని కోరుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి వినతిపత్రం సమర్పించేందుకు అపాయింట్‌మెంట్ కోరామని, అయితే ఇప్పటివరకు అపాయింట్‌మెంట్ లభించలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి కార్యాలయంపై ఒత్తిడి తెస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అసెంబ్లీలో ఈ బిల్లులకు మద్దతు ఇచ్చినప్పటికీ, కేంద్రంలో వాటిని అడ్డుకుంటోందని ఆరోపించారు రాష్ట్రపతి ఆమోదం లభించే వరకు బీసీ రిజర్వేషన్లు అమలు కావని, అందుకే తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30, 2025 లోపు నిర్వహించాలని ఆదేశించిందని ఈ బిల్లు ఆమోదం లేకుండా ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమని ఆయన తెలిపారు. బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇది ఒక్కటే కాదని, భవిష్యత్తులో మరిన్ని బలమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లులను కేంద్రం ఆమోదించకపోతే, ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దించే దిశగా



దేశవ్యాప్త ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. బీసీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే చర్యలను సహించబోమని, అవసరమైతే ప్రజల శక్తితో ఈ బిల్లులను ఆమోదింపజేస్తామని ఆయన ఉద్ఘాటించారు. కేంద్రం ఈ బిల్లులను వీలు చూసి అడ్డుకుంటుందనే అనుమానం ఉందని, రాష్ట్రంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ "జిత్నీ ఆబాదీ, ఉత్నా హిస్సేదారీ" (జనాభాకు తగినట్లు ప్రాతినిధ్యం) నినాదం నుండి ప్రేరణ పొందిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కుల గణన నిర్వహించింది. ఈ గణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ బిల్లులను రూపొందించి, రాష్ట్ర శాసనసభలో ఆమోదించింది. ఈ బిల్లులు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉన్నాయి ఈ ధర్నాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఇండియా బ్లాక్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) నాయకులు కూడా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ ఉద్యమాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

## నిర్మలా సీతారామన్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..



**ఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు మంత్రి తెలిపారు. ముడి పామాయిల్‌పై 2018లో 44 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని 27 శాతం వరకు తగ్గిస్తూ.. వచ్చారని మంత్రి తుమ్మల వివరించారు. ఇటీవల 27.5 శాతం నుంచి 16.5 శాతానికి సుంకం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సుంకాల తగ్గింపు ప్రభావం తెలంగాణ ఆయిల్ పామ్ రైతులపై తీవ్రంగా పడుతుందని చెప్పుకొచ్చారు. దేశంలో అత్యధికంగా తెలంగాణలో 78,870 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతోందని మంత్రి తుమ్మల తెలిపారు. 56,231 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది మరో 50 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు 18,185 మంది రైతులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వివరించారు. తిరిగి 44 శాతం దిగుమతి సుంకం విధించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి వెనక 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు



**హైదరాబాద్:**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సంచలన ఆరోపణలు చేసారు. రేవంత్ రెడ్డి వెనకాల 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు ఉన్నారు. వారంతా తెలంగాణ సంపద దోచుకుంటున్నారని అన్నారు. త్వరలోనే వారి బండారం బైటపెడతానని అన్నారు.

## ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోంది

**కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు... ముమ్మటికీ ముస్లిం డిక్లరేషనే**
**బీసీలకు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర**
**బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర**
**కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైంది**
**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం**
**బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధం**
**50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా?**
**ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?**
**రాష్ట్ర కేబినెట్ లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా?**
**లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా?**
**మీరా బీసీల గురించి మాకు నీతులు చెప్పేది?**
**బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదే**
**ఎంపి బండి సంజయ్**



26 ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్ప బీసీల కోసం కానేకాదని ఎంపి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పింది. మైనారిటీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోంది. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనుకుంటోంది. మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోంది. వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోంది. కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లువల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే. బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదు. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే. కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ తూట్లు పొడిచింది. బీసీలను వంచన చేస్తోందని ఆరోపించారు.పక్కా ప్లాన్ ప్రకారమే తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తోంది. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లును అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం. బీసీ సామాజికవర్గంతోపాటు యావత్ హిందూ సమాజమంతా కాంగ్రెస్ పై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు.బీసీలపట్ల కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప చిత్తశుద్ధి లేనేలేదు. ఈ దేశాన్ని 50 ఏళ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారైనా బలహీనవర్గాల వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిందా? ఎమర్జెన్సీ అనంతరం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ను ఛీత్కరిస్తే తెలంగాణలోని దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మెదక్ నుండి ఇందిరాగాంధీని ఎంపీగా గెలిపించి ఆమెకు రాజకీయ పునర్జన్మ ప్రసాదిస్తే... గెలిచాక కూడా బీసీలకు ప్రధాని, ముఖ్యమంత్రి పదవులు ఇవ్వకుండా ఆ వర్గాల ప్రజలను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దే. 1989లో దేశమంతా కాంగ్రెస్ ఘోర ఓటమి పాలైతే ఉమ్మడి ఏపీ నుండి కాంగ్రెస్ కు 39 స్థానాలను తెలుగు ప్రజలు అందించారు. అట్లాగే 2004, 2009లోనూ కాంగ్రెస్ కు అత్యధిక సంఖ్యలో ఎంపీలను అందించిన తెలుగు ప్రజలను వంచించిన చరిత్ర కాంగ్రెస్ దే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపు అర్ధశతాబ్దం పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కరంటే ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా? బూర్గుల రామక్రిష్ణారావు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహారావు, జలగం వెంగళ్రావు, మర్రి చెన్నారెడ్డి, భవనం వెంకట్రాంరెడ్డి, టంగుటూరు అంజిరెడ్డి, కోట్ల విజయభాస్కర్, నేదురుమిల్లి జనార్ధన్ రెడ్డి, వైఎస్.రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి వంటి అగ్రకులాలకు చెందిన వారికి మాత్రమే ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎందుకు ఒక్కసారైనా అవకాశం ఇవ్వలేదో జంతర్ మంతర్ ధర్నా సాక్షిగా సమాధానమివ్వాలని డిమాండ్ చేస్తున్నా.ఈ దేశంలో తొలిసారి బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదే. బీసీ వ్యక్తికి మూడుసార్లు ప్రధానిగా కొనసాగే అవకాశం కల్పించిన పార్టీ బీజేపీ. కేంద్ర కేబినెట్ లో 27 మంది బీసీలకు, అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదే. దళిత, గిరిజన, మైనారిటీ వ్యక్తులకు అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి అయ్యే అవకాశం బీజేపీ కల్పించిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

## సీఎంపై రాజగోపాల్ రెడ్డి విమర్శలు.. స్పందించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ



**ఢిల్లీ:** సీఎం రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే.. తాజాగా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి( విమర్శించడంపై ఉన్న కారణం ఏంటో తెలుసుంటామని మల్లు రవి తెలిపారు. రేపు రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి వివరాలు తీసుకుంటామని చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో మాట్లాడిన తర్వాత ఏం చేయాలనే దానిపై నిర్ణయం ఉటుందని స్పష్టం చేశారు. అన్ని విషయాలపై రాజగోపాల్ రెడ్డి నుంచి త్వరలోనే వివరణ తీసుకుంటామని పేర్కొన్నారు. రెండు రోజులగా బీసీ ధర్నా ఏర్పాట్లలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఎవరు పట్టించుకోకపోయినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని మల్లు రవి తేల్చి చెప్పారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

వార్తాతరంగాలు



## సంపాదకీయం


# సుంకాలు... శాపనార్థాలు!

రాక తప్పదనుకుంటున్న ముప్పు ముంగిట్లోకొచ్చింది. అమెరికా అధ్యక్షపీఠం అధిష్ఠించింది మొదలు నిలకడలేనితనంతో, పొంతనలేని వ్యాఖ్యలతో మిత్రుల్ని, వ్యతిరేకుల్ని కూడా సమానంగా ఇరకాటంలో పడేస్తున్న డోనాల్డ్ ట్రంప్... గతంలో హెచ్చరించినట్టే సుంకాల మోత మోగించారు. శుక్రవారం నుంచి భారత్ నుంచి వచ్చే సరుకులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, ఇవిగాక రష్యా నుంచి ముడిచమురు, రక్షణ సామగ్రి కొంటున్నందుకు అదనంగా జరి మానా ఉంటుందని ప్రకటించారు. అది ఎంత శాతమో చెప్పకపోయినా రష్యాతో వాణిజ్యం సాగించే భారత్, చైనాలపై 500 శాతం వరకూ అదనపు సుంకాలుంటాయని ఆయన లోగడ ప్రకటించారు. కనుక ఈ సుంకాల కన్నా జరిమానా వాటాయే ఎక్కువుంటుందని అంచనా వేయొచ్చు. తన ఆదేశాలను ఔదలదాల్చనందుకు మన ఆర్థిక వ్యవస్థను 'మృత ఆర్థిక వ్యవస్థ'గా దూషించారు. అనాల్సిన వన్నీ అన్నాక 'ఇంకా భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూద్దాం' అని ముక్తాయించారు. ఆయన హుకుం అమలైతే వస్త్రాలు, రొయ్యలు, ఆభర ణాలు, వజ్రాలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై తీవ్ర ప్రభావం పడుతుందనీ, ఆ రంగాల్లో ఉపాధి దెబ్బతింటుందనీ నిపుణుల అంచనా. ఈ రంగాల్లో 8,700 కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులుంటున్నాయి. ఈ ఏడాది జీడీపీ 6.5 శాతానికి మించి వుండొచ్చని అంచనాలున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అది బాగా తగ్గవచ్చంటున్నారు. ట్రంప్‌కు దౌత్య మర్యాదల సంగతి అటుంచి వ్యక్తిగా ఎలా మెలగాలో కూడా తెలియదు. బహిరంగ బెదిరింపులకు దిగటం, అన్యాయమని అందరికీ తెలిసేలా ప్రవర్తించటం ఆయన నైజం. బ్రెజిల్ సంగతే తీసుకుంటే అక్కడ ఆ మధ్య అధికారం కోల్పోయిన బోల్సోనారో ఆయ నకు ఇష్టుడు. కనుక అతనిపైవున్న నేరారోపణలు ఉపసంహరించి వదిలేయమని తాఖీదు పంపారు. అంగీకరించనందుకు అదనపు సుంకాలు విధించారు. దేశాలకు సార్వభౌమత్వం ఉంటుందనీ, దానికి లోబడి సంబంధాలు నెరపాలనీ ఆయన భావించరు. వాణిజ్య ఒప్పందాలు సాకారం కావాలంటే వాటిని కుదుర్చుకోదల్చుకున్న రెండు పక్షాలకూ పరస్పర విశ్వాసం, నమ్మకం ఉండాలి. ఓపిగ్గా చర్చించాలి. బ్రిటన్‌తో మనకు ఇటీవల కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమే ఇందుకు ఉదాహరణ. దాదాపు మూడేళ్లపాటు ఆ ఒప్పందంపై చర్చలు సాగాయి. ఒప్పందం అన్నాక ఇచ్చిపుచ్చుకోవడా లుంటాయి. 'మేం పుచ్చుకుంటాం... ఇవ్వం' అంటున్నారు. 'మాతో ఒప్పందానికి భారత్ సుముఖంగా వుంది... ఇక సంతకాలే తరువాయి' అంటూ చాన్నాళ్ల క్రితమే మన ప్రభుత్వం తరఫున తానే ప్రకటించారు. ట్రంప్ ఆగ్రహావేశాలకు వేరే కారణాలున్నాయి. మన సాగు, పాడి రంగాలను పరిరక్షించేందుకు అమెరికా నుంచి వచ్చే ఆ ఉత్పత్తులపై మన దేశం అధిక సుంకాలు విధిస్తోంది. ఇందులో సహేతుకత ఉంది. అమెరికాలో ఆ రంగాలకు భారీ సబ్సిడీలుంటాయి. దాంతో తమ ఉత్పత్తుల్ని వేరే దేశాల్లో కారుచౌకగా అమ్ముకోవటానికి వీలుంటుంది. అమెరికాతో పోలిస్తే మన సబ్సిడీలు చాలా తక్కువ. అవి రైతులకు లాభదాయకం కాకపోగా, ఆ రెండు రంగాల్లోనూ వ్యయం విపరీ తంగా పెరిగింది. రైతులు అధిక వడ్డీకి బయట అప్పులు చే యాల్సి వస్తోంది. తీరా గిట్టుబాటు ధర లభించక, అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రంప్ ఒత్తిడి చేస్తున్నట్టు అధిక సుంకాలు తొలగిస్తే ఈ సంక్షోభం మరింత పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆసరాగా ఉన్న ఆ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. నిజానికి ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చేరినప్పుడే మన పాలకులు నిక్కచ్చిగా ఉండాల్సింది. కానీ దాటవేత ధోరణి ప్రదర్శించారు. రష్యాతో వాణిజ్యంపైనా ఇంతే. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలన్నట్టు ఉంటే వేరుగా ఉండేది. కానీ మన దేశం వారి ఆదేశాలు పాటించింది. 2009%-%13 మధ్య మన ఆయుధ కొనుగోళ్లలో రష్యా వాటా 76 శాతం. అదిప్పుడు 36 శాతానికి పడిపోయింది. దీన్ని ఆపేయాలని, తన ఎఫ్%-%35 యుద్ధ విమానాలు, ఎంక్యూ%-%9బి డ్రోన్లు, పీ%-%81 సాగర ప్రాంత గస్తీ విమానాలు కొనితీరాలని అమెరికా ఒత్తిడి తెస్తోంది. నిజానికి భారత్‌కు ఆయుధ అమ్మకాలపై 1960 ప్రాంతాల్లో అమెరికా నిషేధం విధించబట్టే రష్యాపై ఆధారపడటం పెరిగింది. ముడి చమురు విషయానికొస్తే మొన్న ఫిబ్రవరికి రష్యా నుంచి కొనుగోళ్లు 25 శాతం మేర పడిపోయాయి. అదే సమయంలో అమెరికా నుంచి కొనుగోళ్లు వంద శాతం పెరిగాయి. తన అంధభక్త గణాన్ని సంతృప్తిపరచటం కోసం, ఓటుబ్యాంకు పెంచుకోవటం కోసం ట్రంప్ దశాబ్దాల తరబడి ఎంతో ఓపిగ్గా నిర్మించుకుంటూ వచ్చిన ఇరు దేశాల సంబంధాలపైనా గొడ్డలి వేటు వేశారు. దీని పర్యవ సానాలు మనపై ఉన్నట్టే, అమెరికాపైనా ఉంటాయి. ఆయన ధోరణి మారకపోతే మన ఆర్థిక వ్యవస్థ మాటేమోగానీ... అమెరికా ఆర్థిక వ్యవస్థ 'మృతప్రాయం' కావటం ఖాయం.

# నేడు రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి

## భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్

ఆయన వంగదేశంలో 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవీలకు పద్నాలుగవ సంతానంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మించాడు. ఠాగూర్ గానూ, రవీంద్రుని గాను ప్రసిద్ధుడైన ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఈయనే. రవీంద్రుడు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన మునుల గురుకులాల తరహాలోనే శాంతినికేతన్‌గా ప్రసిద్ధి గాంచిన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్న పిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లో భోజనం చేసేవారు. ప్రాతఃకాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకొని, తమ గదులను తామే శుభ్రపరచుకొని స్నానం చేయడం, ప్రార్థన చేయటం, నియమిత వేళలలో నిద్ర పోవటం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలుకుట, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం వారికి నేర్పేవారు. 1919 లో కళా భవన్ ను ఆయన స్థాపించారు. ఇక్కడ విద్యారులు విభిన్న కళాలను నెర్చుకునెవారు. స్వాతంత్ర్య సాధన,జనగణమణరవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడాడు. పృథ్వీరాజు పరాజయం గురించి ప్రబోధాత్మక పద్యనాటకాన్ని రచించాడు. బ్రిటీష్ ప్రభుత్వం తిలక్‌ను నిర్భంధించినపుడు రవీంద్రుడు తీవ్రంగా విమర్శించాడు. బెంగాల్ విభజన ప్రతిఘటనోద్యమంలో రవీంద్రుడు ప్రముఖపాత్ర వహించాడు. జాతీయ నిధికి విరాళాలు వసూలు చేశాడు. రవీంద్రనాథ టాగోర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటిగా బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరాన్ని ఆలపించాడు. రవీంద్రుడు వ్రాసిన ' జనగణమణ ' ను జాతీయ గీతంగా ప్రకటించేముందు "వందేమాతరం", "జనగణమన" లపై దేనిని జాతీయ గీతంగా ప్రకటించాలని సుదీర్ఘ చర్చ, తర్జన భర్జనలు జరిగాయి. అంతిమంగా రవీంద్రుడి 'జనగణమన' దే పైచేయి అయింది. దీంతో రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న జనగణమన ను



జాతీయ గీతంగా వందేమాతరం ను జాతీయ గేయంగా ప్రకటించాడు. అదే సమయంలో రెండూ సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసాడు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనపుడు రవీంద్రుడు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురి అయ్యాడు. తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్లాడు. కానీ ప్రయోజనం లేకపోయింది. రచయితగా, సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా టాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. గీతాంజలి', గోరా, ఘరే బైరే మొదలైన రచనలన్నీ సహజత్వం ఉట్టిపడేలా సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా వాడుక భాషలో, సరళమైన శబ్దాలతో ఉండేలా, దేశభక్తిని, విశ్వమానవ సౌభ్రాతత్వం చాటేలా రెండు గీతాలను భారతదేశం(జనగణమన), బంగ్లాదేశ్ (అమార సోనార్ బంగ్ల) జాతీయ గీతాలను రచించారు. ఈయన కేవలం గీత రచయిత మాత్రమే కాదు.. నాటక రచయిత, నాటక కర్త, వక్త, వ్యాఖ్యతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రసిద్ధి చెందాడు. వీటితో పాటు ప్రపంచ ప్రజలందరినీ ఉత్తేజపరిచే సందేశాన్నిచ్చిన విశ్వకవి మాతృభూమి, మానవ సంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ 1941వ సంవత్సరంలో ఆగస్టు 7వ తేదీన తుదిశ్వాస విడిచారు. రవీంద్రుని రచనలలో గీతాంజలి చాలా గొప్పది. ప్రపంచ సాహిత్యంలో ఇది గొప్ప రచన. మానవుని కృంగదీసే నిరాశా నిస్పృహలను, సకల సృష్టిని ప్రేమభావంతో చూచి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం గీతాంజలిలోని ముఖ్యాంశం. రవీంద్రుని గీతాంజలిలో విస్తృతంగా జనప్రియమైన రచన, "ఎక్కడ మనస్సు నిర్భయంగావుంటుందో,ఎక్కడమానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,ఎక్కడవిజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మ్రగ్గిపోవదో,ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాహిరిల్లుతవో,ఎక్కడా విరామమైన అన్వేషణ,పరిపూర్ణత వైపు చేతులుచాస్తుందో,ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుటెడారిలో ఇంకిపోదో,తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో-ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి, తండ్రీ! నా దేశాన్ని మేల్కొంచేట్టు అనుగ్రహించు. ఇది యిప్పటికి ఎప్పటికి ఓ మహా అద్భుత కావ్యం చరిత్రలో నిలిచిపోతుంది

# రైలు ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్..

**హైదరాబాద్, ఆగస్టు 6:**రైల్వే.. దేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ. రోడ్డు మార్గాలు ఉన్నా.. దూరప్రాంత ప్రాయాణాలకు ఎక్కువ మంది ఉపయోగించే రవాణా సాధనం రైలు. పేద, మధ్యతరగతిలోపాటు సంపన్నులు కూడా రైలు ప్రయాణాన్ని సౌకర్యంగా భావిస్తారు. భారత రైల్వే ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. కానీ, ఇప్పటికీ రద్దీకి తగినట్లుగా రైలు సౌకర్యాలు అందుబాటులో లేవు. ఏటా వేలాది మంది ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. గడిచిన మూడేళ్లలో 1.09 కోట్ల టికెట్లు రద్దయ్యాయి. దీంతో రైల్వే భారీగా ఆదాయం కోల్పోయింది. ఇందుకు ప్రధాన కారణం రైలు టికెట్ కన్‌ఫామ్ కాకపోవడమే. కొవిడ్ తర్వాత ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటకం వైపు పెరిగిన ఆసక్తి రైలు ప్రయాణ డిమాండ్‌ను గణనీయంగా పెంచింది. అయితే, వెయిటింగ్ లిస్ట్ సమస్య, టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాల్సి వస్తోంది. ఇంత పెద్ద ఎత్తున టికెట్లు రద్దయ్యాయంటే.. దేశంలో రైళ్ల డిమాండ్ ఏమేరకు ఉందో అర్థమవుతుంది.కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రజలు ప్రకృతి పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలైన తిరుపతి, విశాఖపట్నం, ఢిల్లీ వంటి ప్రాంతాలకు ఎక్కువగా ప్రయాణిస్తున్నారు. విమాన టికెట్ల ధరలు



గణనీయంగా పెరగడంతో రైలు ప్రయాణం సరసమైన ఎంపికగా మారింది. అయితే, సికింద్రాబాద్, విజయవాడ, తిరుపతి వంటి ప్రధాన మార్గాల్లో రైళ్ల సంఖ్య డిమాండ్‌ను తట్టుకోలేకపోతోంది. పండగలు, వేసవి సెలవుల సమయంలో సగటున 400%-%500 సీట్ల వెయిటింగ్ లిస్ట్ సాధారణమైంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు. లేదా టికెట్ కన్ఫర్మ్ కాకపోవడంతో ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వేలో 1.09 కోటి టికెట్లు రద్దయ్యాయి, సగటున ఏటా 36.3 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణానికి దూరమయ్యారు. ఇందులో 66% (72.13 లక్షలు) స్లీపర్ క్లాస్ టికెట్లు, చైర్‌కార్‌లో 1.15 లక్షలు, సెకండ్ సిటింగ్‌లో 4 లక్షల మంది ఉన్నారు. ఈ రద్దులు టికెట్ కన్ఫర్మేషన్ లేకపోవడం వల్ల సంభవిస్తున్నాయి.వందేభారత్, రాజధాని, దురంతో, శతాబ్ది వంటి వేగవంత రైళ్లు ధర ఎక్కువైనప్పటికీ, వేగం, సౌకర్యం కారణంగా డిమాండ్‌లో ఉన్నాయి. సికింద్రాబాద్%-%విశాఖపట్నం మార్గంలో రెండు వందేభారత్ రైళ్లు ఉన్నప్పటికీ, టికెట్లు త్వరగా అయిపోతున్నాయి. ఈ రైళ్లు పూర్తిగా ఏసీ బోగీలతో నడుస్తున్నప్పటికీ, సామాన్య ప్రయాణికులకు స్లీపర్, సెకండ్ సిటింగ్ వంటి సరసమైన ఎంపికలు ఎక్కువగా అవసరమవుతున్నాయి. ఈ డిమాండ్‌ను తీర్చడానికి రైల్వే శాఖ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. టికెట్ రద్దుల వల్ల దక్షిణ మధ్య రైల్వే గత మూడేళ్లలో రూ.395.03 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. ఈ నష్టం అదనపు బోగీలు లేదా రైళ్లను ఏర్పాటు చేయడం ద్వారా నివారించే అవకాశం ఉంది. రద్దు ఛార్జీల రూపంలో రైల్వే రూ.698 కోట్లు సంపాదించినప్పటికీ, ఇది దీర్ఘకాలిక ఆదాయంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

# అప్ డేట్ కాకపోతే..ఇంటికే

ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. లే-ఆఫ్స్ ఐటీ ఉద్యోగుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. ఒక్క జూలై నెలలోనే 23 వేల 486 మంది ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. అంతేకాదు.. 2025లో ఇప్పటివరకూ.. ఈ 7 నెలల వ్యవధిలో 112 ఐటీ కంపెనీలు 81 వేల 28 మందిని ఉద్యోగాల నుంచి తొలగించిందంటే ఐటీ ఉద్యోగుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. లే-ఆఫ్స్ చేసిన కంపెనీల్లో టెక్ దిగ్గజ కంపెనీలైన మెటా, గూగుల్, ఇంటెల్ కూడా ఉన్నాయి.టెక్ ఇంజినీర్లకు గడ్డు పరిస్థితి ఎదురవనుంది. అనేక టెక్ కం పెనీలు వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నాయి. టీసీఎస్ మొదలుకొని ఇంటెల్, మైక్రోసాఫ్ట్, మెటా కంపెనీలు తమ ఉద్యోగులను తొలగించనున్నట్టు పేర్కొంది. మారుతున్న వ్యాపార అవసరాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ)పై పెట్టుబడి, ఖర్చుల్ని తగ్గించుకునేందుకే ఈ నిర్ణ యం తీసుకుంటున్నట్టు తెలిపాయి. అయితే కొన్ని కంపెనీలు ఈ కోతల సామర్థ్యం, పునర్నిర్మాణంలో భాగంగా చేస్తున్నామని చెబుతున్నాయి.భారతీయ అతిపెద్ద టెక్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. దాని వర్క్‌ఫోర్స్‌ను 2 శాతం మేర తగ్గించనుంది. దీనివల్ల టీసీఎస్‌లో 12వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోను న్నారు. ఏఐ ఆధారిత ఉత్పాదకత లాభాలే లేఆఫ్స్‌కు కారణమని కంపెనీ పేర్కొంది.మైక్రోసాఫ్ట్ కూడా ఈ ఏడాది 15వేల మందిని తొలగించింది. దీంతో పాటు సరైన ప్రదర్శన చేయని మరో 2వేల మందికి కూడా కంపెనీ ఉద్వాసన పలికింది. మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాల కోసం దాదపుగా 80 బిలియన్ డాలర్లు ఖర్చు పెడుతోంది. దీంతో ఖర్చు ల్ని తగ్గించుకోవడానికి ఉద్యోగుల్ని తీసేస్తున్నట్టు తెలిపింది.ఇంటెల్ ఈ సంవత్సరంలో దాదాపు 24వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని చూస్తోంది. జర్మనీ, పోలండ్‌కు చెందిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసుకుంటున్నట్టు సమాచారం. చిప్ మేకర్ అయిన ఇంటెల్.. ఎన్విడియా నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటుంది.ఈ ఏడాది ప్రారంభంలోనే మెటా తన వర్క్‌ఫోర్స్ నుంచి 5 శాతం మందిని తొలగించింది. తాజాగా కంపెనీలోని రియాలిటీ ల్యాబ్స్ విభాగంలో ఉద్యోగుల లేఆఫ్స్‌ను ప్రకటించింది.



వీటితో పాటు జపాన్ టెక్ దిగ్గజం పానాసోనిక్ కూడా లేఆఫ్స్ జాబితాలో చేరిందిలా ఒకరిద్దరు కాదు.. వేలాది మందిని ఐటీ కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయి. "ప్రాజెక్టులు లేవు.. పనితీరు సరిగ్గా లేదు" అని పేర్కొంటూ సైలెంట్లేఆఫ్స్ చేపడుతున్నాయి. ప్రాజెక్టులు, స్కిల్స్ లేవని చెబుతూ రిజైన్ చేయాలని బెంచ్?పై ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నాయి. వాళ్లతో ఎలాగోలా రిజైన్ చేయించి, ఇంటికి పంపించి వేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లేఆఫ్మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.ఐటీ రంగాన్ని కుదిపేస్తున్న సైలెంట్ లేఆఫ్స్?కు ముఖ్య కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఏఐ వినియోగం పెరిగింది. మనుషులు చేయాల్సిన పనులు మొత్తం ఏఐ టూల్స్ చేస్తున్నాయి. దీంతో కంపెనీలు తమ ప్రొడక్షన్ కాస్ట్?ను తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తే జీతాల భారం తగ్గుతుందని భావిస్తున్నాయి.బెంచ్?పై ఉన్న ఉద్యోగులతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నాయి. ఐటీ కంపెనీల్లో ఏఐ కారణంగానే చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారని, రానున్న రోజుల్లో ఏఐ వాడకం మరింత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఐటీ రంగంలో నిలదొక్కుకోవాలంటే లేటెస్ట్ టెక్నాలజీని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని, స్కిల్స్ పెంచుకోవాలని సూచిస్తున్నారు. ఏఐ, రోబోటిక్స్, మెషీన్ లర్నింగ్, డేటా అనలిటిక్స్ వంటి కోర్సులు నేర్చుకున్నోళ్లకు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే చాన్స్ ఉందని చెప్పారు.. ఖర్చులను తగ్గించుకు నేందుకు దాదాపు 10వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్లాన్ సిద్ధం చేసు కుంది. మరో వైపు ఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి.మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుంది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచిద్దామని అనుకునేవారి సంఖ్య పెరుగుతుంది.ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తాయి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ అంతా ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీమైనా పరిస్థితి తారుమారవుతుంది. అందుకే.. కొంత కాలం ఇబ్బందికర పరిస్థితులు తప్పవన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# సమస్యల సుడిగండంలో
# గులాబీ దళపతి

**హైదరాబాద్, ఆగస్టు 6:** ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణామాలు కేసీఆర్ కు పెద్ద తలనొప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్రమాదవశాత్తు పడి కాలు విరగడం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావడం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలుకలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు. పార్టీ పగ్గాలు వారసునికి అప్పగించి దర్జాగా ఫామ్ హౌస్ నుంచి రాజకీయాలు చేయవచ్చని భావించిన కేసీఆర్ ప్రస్తుతం పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని ఎలా అధిగమించాలి అనే దీర్ఘాలోచనలో పడిపోయారు. తాజాగా కాళేశ్వరం పై వచ్చిన ఘోష్ కమిషన్ విడుదల చేసిన రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం ఏ విధంగా చర్యలకు ఉపక్రమిస్తుందనే విషయంలో ఎటుపాలుపోని స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చూపిన దర్పం, ఆర్భాటం ప్రస్తుతం కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తన వారిని ఏవిధంగా రక్షించుకోవాలని ఆలోచనలు చుట్టుముట్టి ఆయన్ను మరింత క్రుంగదీసేలా



చేస్తున్నాయి. చంద్రబాబుతో విభేదించి తెలంగాణ సాధనే ధ్యేయంగా ఉద్యమాన్ని ఉరక లెత్తించి, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్, బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు, వేసిన ప్రణాళికలు, ఆచరించిన వ్యూహాలు ప్రత్యర్థి పార్టీలో నాయకత్వ లేమితో, అభిప్రాయ బేధాలు రెండోసారి తిరిగి ముఖ్యమంత్రి పదవి వరించేందుకు దోహదం చేశాయి. మొదటి ఐదేళ్లు చక్కగా పాలన అందించిన సర్కార్ రెండో టర్మ్ లో ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది, అదే సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఊహించని రీతిలో అనూహ్య విజయంతో ఒక్కసారిగా కుప్పకూలిన పార్టీని ఏవిధంగా కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అపర చాణక్యుడు, రాజకీయ దురంధరుడు గా పిలువబడే కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. ఒకవైపు ఇంటిపోరు మరోవైపు పార్టీలో చెలరేగుతున్న ధిక్కారస్వరాలతో ఆయన మదన పడిపోతున్నారు ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఏర్పాటుచేసిన ఒక ఉద్యమ పార్టీని ఒంటి చేత్తో నడిపిస్తూ ముందుకు అడుగు ముందుకు వెళ్తూ ఎన్నో జయాపజయాలను మూటగట్టుకుని ఎంతోమంది గొంగళి పురుగులను కౌగిలించుకొని, రాష్ట్ర సాధన ధ్యేయంగా అన్ని పార్టీలతో దాదాపు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకుని 2010 డిసెంబర్ నవంబర్ 29 నుంచి నవంబర్ 29 ఏకంగా ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని పది రోజులపాటు రాష్ట్రంలో అన్ని వర్గాలను అన్ని పార్టీల నాయకులను ఏకం చేసి ఉద్యమాన్ని తన వైపుకు నిరంతర ఉద్యమ పోరాటంలో అలుపెరుగని నాయకునిగా పేరు పొందారు. రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థినీ ఊపిరిసల్పకుండా చేసే విద్యను ఔపోసన పట్టిన కేసీఆర్ తన్ను చుట్టుముట్టిన సమస్యలను ఎలా అధిగమిస్తారు అనే విషయమై పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## అమిత్‌షాపై పరువునష్టం వ్యాఖ్యలు.. రాహుల్‌కు బెయిల్



**రాంచీ:** కేంద్రం హెం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జార?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు.

**కోర్టు చుట్టూ భారీ భద్రత**

దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు.

**రాహుల్‌పై కేసు ఏమిటంటే..**

రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## బీసీలను భ్రమ పెట్టేందుకు
# ఉత్తుత్తి ధర్నాలు..

### కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు?

**హైదరాబాద్‌జి:** బీసీల రిజర్వేషన్ల బిల్లు గురించి ప్రజలను భ్రమ పెట్టేందుకే దిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలాడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే దిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదన్నారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను ఆమె బుధవారం ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందునుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటలపాటు దీక్షకు పూనుకుంటే కోర్టు నుంచి అనుమతి రాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు దిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదు, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారని.. తమకు అన్ని వర్గాల మద్దతు లభిస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీలు చిత్తశుద్ధితో పనిచేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని



అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తు.చ తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే ఆయన దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేకసార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పేవారని పేర్కొన్నారు.

## మహువా మొయిత్రా రిసెప్షన్ లో రేవంత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** టీఎంసీ ఫైర్ బ్రాండ్, ఎంపీ మహువా మొయిత్రా.. బిజు జనతా దళ్ మాజీ ఎంపీ పినాకీ మిశ్రా రిసెప్షన్ ఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. హోటల్ లలిత్‌లో జరిగిన వీరి రిసెప్షన్‌కు.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సహా ఇండియా కూటమి నేతలు, పలు రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. ఇందులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఉన్నారు. మహువా మొయిత్రా-పినాకీ మిశ్రాల వివాహం.. మే 30వ తేదీన అతికొద్ది మంది సన్నిహితుల మధ్య జర్మనీలో జరగ్గా.. 2 నెలల తర్వాత ఢిల్లీలోనిర్వహించారు. ఈ రిసెప్షన్ వేడుకలో మహువా మొయిత్రా బంగారు అంచు కలిగిన ఎర్రటి చీరలో సంప్రదాయ బంగారు ఆభరణాలు ధరించారు. ఇక పినాకీ మిశ్రా.. తెలుపు రంగు సంప్రదాయ దుస్తులు వేసుకోగా.. వాటి చివరలు రెడ్ కలర్‌తో ఎంబ్రాయిడరీ చేశారు. ఈ జంటకు అభినందనలు చెప్పేందుకు చాలా మంది ఈ రిసెప్షన్‌లో పాల్గొన్నారు. టీఎంసీ ఎంపీలు సాగరిక ఘోష్, రచనా బెనర్జీ, సాయోనీ ఘోష్ ఈ రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, శివసేన ఉద్ధవ్ ఠాక్రే ఎంపీ ప్రియాంక చతుర్వేది, కాంగ్రెస్ ఎంపీ కున్వార్ డానిష్ అలీలు కూడా ఉన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు ఎంపీగా మహువా మొయిత్రా విజయం సాధించారు. ఇక పినాకీ మిశ్రా.. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్‌గా పనిచేస్తున్నారు. 1996లో తొలిసారి పూరీ లోక్‌సభ నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పినాకీ మిశ్రా ఎంపీ అయ్యారు.

## తెలంగాణ పోరాట యోధుడు జయశంకర్.....

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని సీఎం రేవంత్ రెడ్డి. అన్నారు. బుధవారం జయంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం రేవంత్ రెడ్డి, స్మరించు కున్నారు తెలంగాణ జాతిపిత జయశంకర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటా రని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఏజెండాను ఆయన వదిలి పెట్టలేదన్నారు తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా బతికి



కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన స్ఫూర్తి జయశంకర్ అని ఆయన అన్నారు. అయన తెలంగాణ పోరాట యోధుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ప్రజలు ఏ విధంగా నష్ట పోయారో ఎప్పటికప్పుడు గణాంకాల తో వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా ఉంచిన ఘనత జయశంకర్ దేనని సీఎం అన్నారు.

## జూబ్లీహిల్స్
# టిక్కెట్ ఎవరికి..

**హైదరాబాద్, ఆగస్టు 6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ పార్టీలో కాక రేపుతోంది. గ్రేటర్‌లో రెండో బైపోల్‌లో గెలిచి సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్‌కు ఆశావహుల వడపోత కష్టంగా మారుతోందట. ఒక్క బైపోల్ టికెట్ కోసం ఏకంగా పది మంది నేతలు పోటీ పడుతుండటంతో పాటు..అందులో రెండు మూడు వర్గాలుగా విడిపోయారట టికెట్ యాస్పిరెంట్స్. సీఎం రేవంత్ వర్గంగా ఇద్దరు నేతలు రంగంలోకి దిగుతుండగా.. అధిష్టానం మనుషులుగా మరికొందరు, పలువురు సీనియర్ మంత్రుల సన్నిహితులుగా ఇంకొందరు టికెట్ ఫైట్‌లో జోరు పెంచారట. ఈ నేపథ్యంలో టికెట్ దక్కేదెవరికి? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ రేసుగుర్రం ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటికే హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మరో ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌లకు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. మంత్రులకు మరింత సహకారం అందించేందుకు ఒక్కొక్క మంత్రికి ముగ్గురు చొప్పున కార్పొరేషన్ ఛైర్మన్లకు బాధ్యతలు ఇచ్చింది. ఇంత సీరియస్‌గా ఫోకస్ పెట్టిన అధికార పార్టీ నుంచి టికెట్ దక్కించుకోవడానికి అనేక మంది నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లోకల్ లీడర్‌కే టికెట్ ఇస్తామన్న మంత్రి పొన్నం కామెంట్స్‌తో రచ్చ స్టార్ట్ అయింది. టికెట్ ఆశిస్తున్న ఫిరోజ్‌ఖాన్ మంత్రి పొన్నం కామెంట్స్‌ను తప్పుపట్టారు. ఏకంగా వయనాడ్, రాయ్‌బరేలీలో రాహుల్, ప్రియాంక లోకలా అంటూ ఫిరోజ్‌ఖాన్ ప్రశ్నించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే పొన్నం లోకల్ కామెంట్ కారణంగానే మరో ఇద్దరు మంత్రులకు బైపోల్ బాధ్యతలు అప్పగించినట్లు కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తోంది. జూబ్లీహిల్స్ బరిలో నిలిచేందుకు చాలామంది నేతలు పోటీ పడుతున్నా చివరికి నలుగురి నేతల మీదనే ప్రధానంగా ఫోకస్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్, నవీన్ యాదవ్‌తో పాటు సీఎంకు అత్యంత సన్నిహితులైన ఫఈమ్ ఖురేషీ, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఎంఐఎం మద్దతు కాంగ్రెస్‌కు కీలకంగా మారింది. దీంతో పతంగి పార్టీ పెద్దలకు నచ్చిన నేతకే హస్తం పార్టీ టికెట్ దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అయితే ఎంఐఎం సపోర్ట్ చేయకపోవచ్చన్న చర్చ నడుస్తోంది. ఒకవేళ కాదు కూడదని కాంగ్రెస్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపితే..ఎంఐఎం పోటీకి నిలిచే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. మైనార్టీని కాకుండా ఎవరిని బరిలో



దింపినా తమకు అభ్యంతరం లేదని ఎంఐఎం చెప్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మైనార్టీని బరిలో దింపితే%ౌ%అతను గెలిస్తే ఏకంగా మంత్రి అయ్యే ఛాన్స్ ఉండటంతో ఎంఐఎం కీ రోల్ ప్లే చేస్తోందనే టాక్ నడుస్తోంది. దీంతో అజారుద్దీన్ విషయంలో కాంగ్రెస్ ఆలోచనలో పడిందంటున్నారు. ఇక మరో మైనారిటీ నేత సీఎం రేవంత్‌కు సన్నిహితుడైన ఫయిమ్ ఖురేషీకి అయితే ఎంఐఎం సపోర్ట్ చేసేందుకు రెడీగా ఉందంటున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫయిమ్ ఖురేషీపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో..ఫయిమ్‌కు సీఎం మద్దతు ఉన్నప్పటికీ సీనియర్లు విముఖత చూపుతున్నారట. ఇక జూబ్లీహిల్స్ టికెట్ రేసులో సీఎంకు అత్యంత సన్నిహితుడైన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రోహిన్ రెడ్డి కూడా ఎన్నికల బరిలో నిలవాలని ఉవ్విళ్లూరుతున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉండటంతో టికెట్ దక్కించుకోవాలని గట్టి కసరత్తు చేస్తున్నారు. ఇక లోకల్ చంటిగా పేరొందిన నవీన్ యాదవ్ ఉప ఎన్నికల సీటు విషయంలో గంపెడాశలు పెట్టుకున్నారు. జూబ్లీహిల్స్‌లో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం కూడా కలిసొస్తుందని ఆశిస్తున్నారు. పార్టీ కూడా లోకల్ లీడర్లకే టికెట్ ఇవ్వాలని భావిస్తోందట. అందుకు అనుగుణంగా ఎన్నికల ఇంచార్జ్‌గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో మైనార్టీ నేతలను మినహాయిస్తే..రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్ హైదరాబాద్ లోకల్ లీడర్లు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది.

## రాహుల్ గాంధీని ప్రధాని చేస్తాం..

### సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అంత కదం తొక్కారు. ఈ మేరకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుకు ధర్నా చేపట్టారు. బీసీ రిజర్వేషన్లు ఇచ్చే వరకు వదలము అని నినదాలు చేశారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు.

**బిల్లును ఆమోదించలేదు..**

బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి.. రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఇంతవరకు రాష్ట్రపతి బిల్లును ఆమోదించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇండియా కూటమి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు.

**అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు..**

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతిని అపాయింట్‌మెంట్ అడిగాం.. కానీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ తరహాలో దేశంలోనూ జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని మోదీ, అమిత్‌షా చెప్పి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**కేంద్రంపై విమర్శలు..**



బీసీ బిల్లు ఆమోదించకుంటే ప్రధాని మోదీని గద్దె దించుతామని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రానికి బిల్లు పంపి 4 నెలలు అవుతున్నా ఆమోదించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ధర్నా చేస్తున్నా కేంద్రానికి కనువిప్పు కలగడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకపోతే.. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధాని చేసి రిజర్వేషన్లు సాధించుకుంటామని ప్రతిఘటించారు. రిజర్వేషన్లు ముస్లింల కోసం కాదు.. బలహీన వర్గాల కోసం ఆయన స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

# చెట్లకు ప్రాణం పోసి..

**కరీంనగర్, ఆగస్టు 6:**మన ఊళ్ళల్లో ఎన్నో చెట్లను మనం పుట్టినప్పటి నుండి చూస్తుంటాం. వాటి నీడ కింద ఆడుకుని ఉంటాం. వాటి చుట్టూ ఎన్నో మధురస్మృతులు కూడా ఉంటాయి. అలాంటి చెట్లను నరికేస్తున్నారంటే మనకూ బాధ అవుతూ ఉంటుంది. అలాంటి సంఘటనను సత్తయ్య చూడలేకపోయారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని రైతుల పొలాల్లో, తోటల్లోని సుమారు 20 నుంచి 25 ఏళ్ల వయసున్న రావి తదితర 15 చెట్లను నరికేయబోతున్నారని ఆయనకు తెలిసింది. ఆ చెట్లను రక్షించుకోవాలనుకున్నారు, ఆయిల్ పామ్ చెట్లను సాగు చేయడం అంత ఆషామాషీ కాదు. ఎన్నో సవాళ్లు ఎదురవుతూ ఉంటాయి. వాటిని అధిగమించడానికి రైతులు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురానికి చెందిన రైతు పాషా ప్రస్తుతం అలాంటి పనే చేస్తున్నారు. ఆయన ఆయిల్‌పామ్ తోటలో చెట్లకు గానోడెర్మా తెగులు సోకింది. దీంతో వేరు, కాండం దెబ్బతింటోంది. దీంతో చెట్లను కాపాడడానికి ఆయన సెలైన్ ను ఉపయోగిస్తూ ఉన్నారు. ఆయిల్‌పామ్ చెట్టుకు రంధ్రం చేసి 200 ఎంఎల్ నీటిలో హెక్సాకోనజోల్‌ను 20 ఎంఎల్ కలిపి సెలైన్ ద్వారా కాండానికి అందిస్తున్నారు. ఈ చికిత్సతో మొక్క చనిపోకుండా సాధారణ స్థితికి తీసుకురావచ్చటహైదరాబాద్‌లోని వటా ఫౌండేషన్ రహదారులు, భవనాల నిర్మాణాల్లో భాగంగా తొలగించే మహా వృక్షాలను ఇతర ఖాళీ స్థలాల్లో నాటి బతికిస్తున్న విషయం తెలుసుకుని వారిని సంప్రదించారు.వారి సహకారంతో ఆ చెట్లను గ్రామంలో పలు చోట్ల నాటారు. వాటిలో 14 తిరిగి ప్రాణం పోసుకోవడం విశేషం

## బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా.. కనిమొళి మద్దతు



**ఢిల్లీ,ఆగస్టు 6 :** బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు ఇవాళ( బుధవారం) పార్లమెంట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా కనిమొళి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు డీఎంకే ఎంపీ కనిమొళి. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డీఎంకే పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు.

## బీసీ బిల్లుపై.. కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం




**ఢిల్లీ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్‌లో ధర్నా సైతం చేపట్టారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలపై బీజేపీ నేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. బీసీ రిజర్వేషన్‌లో ముస్లింలను కలపొద్దని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముస్లింలు లేకుండా అయితేనే బీసీ బిల్లుకు కేంద్రప్రభుత్వం అమోదిస్తుందని బీజేపీ నేతలు అంటున్నారు. అయితే ఈ విషయంపై బీజేపీ, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఆరోపణలు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి.. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడారు. అదే సమయంలో బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బీసీ బిల్లు గురించి మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. భారతదేశంలో అత్యధికంగా బీసీ బిడ్డలు ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలకు సిగ్గుందా.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు ఎందుకు ఆమోదం తెలపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజలను కలిసి కష్టాలు తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయాలని కోరారు. బీసీ బిల్లుపై మోదీ ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోందని నిలదీశారు ఎమ్మెల్సీ విజయశాంతి.

**ఈబీసీ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారు: ఎమ్మెల్సీ విజయశాంతి**

పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అంటున్నారని.. మరి ఈబీసీ రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ఎమ్మెల్సీ విజయశాంతి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నేతలకు, మోదీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీలను అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ బీసీల కోసం ముందడుగు వేసిందని ఉద్ఘాటించారు. మోదీకి బీసీ బిడ్డలు ఎవరూ ఓటు వేయరని తెలిపారు. బీసీ బిల్లుకు కేంద్ర మద్దతు తెలపాలని ఎమ్మెల్సీ విజయశాంతి డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదు: పాయల్ శంకర్**

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కి లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రోజే తాము చెప్పామని గుర్తుచేశారు. బీసీ బిల్లులో ముస్లిం రిజర్వేషన్ ఉంటే కేంద్ర ప్రభుత్వం.. ఈ బిల్లును అమలు చేయడానికి ఒప్పుకోదని స్పష్టం చేశారు. బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని కాంగ్రెస్ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారని.. రెండు సంత్సరాలు అయిన ఒక్క పైసా కూడా ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. ఇవాళ(బుధవారం) బీజేపీ కార్యాలయంలో పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడారు. రూ.20 వేల కోట్లు బీసీలకు ఇవ్వడానికి ఏ షెడ్యూల్ అడ్డువస్తుందో చెప్పాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిలదీశారు. రాహుల్‌గాంధీ దేశం అంతా తిరుగుతూ తెలంగాణ బీసీలకు 42శాతం అమలు చేస్తున్నామని గొప్పగా చెబుతున్నారని... కానీ తెలంగాణలో ఎక్కడ ఎప్పుడు అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్‌కు ఏనాడూ బీసీని ముఖ్యమంత్రిని చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని నిలదీశారు. ముస్లింలకు పదిశాతం కట్టబెట్టడానికే కాంగ్రెస్ డ్రామాలు చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అందుకే అక్బరుద్దీన్, అసదుద్దీన్ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారా..? అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో కాంగ్రెస్ ఏనాడూ 20 మంది బీసీలకి మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా 42శాతం బీసీల కోసం కాదని విమర్శించారు. ముస్లింలకి పదిశాతం ఇచ్చి బీసీల హక్కులను కాంగ్రెస్ నేతలు దోచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రపూరిత ఆలోచన మానుకోవాలని హితవు పలికారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో బీసీ బిల్లు గురించి కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ లోటస్ స్టార్టట...

**మహబూబ్ నగర్, ఆగస్టు 6:**పాలమూరు పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. జనరల్ ఎలక్షన్స్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పొలిటికల్‌గా పట్టు సాధించేందుకు కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఇప్పటికే బీఆర్ఎస్‌లో రెండు వికెట్లు పడగా మరికొంత మంది లైన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అంతగా కలిసి రాకపోయినా..పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫర్ఫామెన్స్ చూపించింది.మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ విజయం సాధించగా..నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ కూడా గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. ఇలా ఉమ్మడి పాలమూరులో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉండటంతో అక్కడి నుంచే ఆపరేషన్ లోటస్‌ను స్టార్ట్ చేసిందట బీజేపీ. అయితే బీఆర్ఎస్‌లో ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునే స్కెచ్ వేస్తున్నారు కమలం లీడర్లు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరుకు సంబంధించి ఆపరేషన్ ఆకర్ష్ బాధ్యతను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు అప్పగించారట. పాలమూరులో సీనియర్ నేత కావడం..పార్టీలకు అతీతంగా మంచి సత్సంబంధాలు ఉండటంతో చేరికలపై డీకే అరుణ ఫోకస్ పెట్టారట.ఆపరేషన్




ఆకర్ష్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పై మొదట ఫోకస్ పెట్టారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కమలం పార్టీ నేతలతో జరిపిన చర్చలు సక్సెస్ కావడంతో బీజేపీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి మంచి రోజు కావడంతో కాషాయ కండువా కప్పుకోవాలని గువ్వల డిసైడ్ అయ్యారు. ఇక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీజేపీ గూటికి చేరుతున్నారు.ఈ ఇద్దరు నేతల చేరికతో పాలమూరులో ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది కమలం పార్టీ. వీరితో పాటు మరికొంత మంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో బీజేపీ నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే జైపాల్ యాదవ్, మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.మహబూబ్‌నగర్ పార్లమెంట్‌పై కూడా బీజేపీ ఫోకస్ పెట్టిందట. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ సెగ్మెంట్ కొడంగల్ ఇదే పార్లమెంట్ పరిధిలో ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో డీకే అరుణ బీజేపీ ఎంపీగా గెలిచారు. అయితే మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోనూ..కొందరు బీఆర్ఎస్ నేతలతో కమలనాథులు సంప్రదింపులు స్టార్ట్ చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మొదటగా తమవైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారట.ఆ తర్వాత మిగతా నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టేలా ప్రణాళికలు రచిస్తోందట కమలం పార్టీ. దక్షిణ తెలంగాణలో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉన్న పాలమూరులో పట్టు సాధించేందుకు బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే ప్లాన్‌లో ఉందట కాషాయ దళం. నడిగడ్డ సెంట్రిక్‌గా కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# మోడల్ టీచర్లపై ఎందుకీ వివక్ష

**నిజామాబాద్, ఆగస్టు 6:**వారు అందరిలాగా ప్రభుత్వ ఉద్యోగులే. కానీ జీతాల విషయానికొస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వారిని వేరుగా చూస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లందరికీ ఒక విధానం.. మోడల్ స్కూల్ టీచ ర్లకు మాత్రం మరో విధానం.. అవును ఇది నిజమే. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు పడితే రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకు మాత్రం జీతాలు ఎప్పుడు పడతాయో తెలియదు.జీతాలు తమ ఖాతాల్లో ఏ తేదీనా జమ అవుతాయనేది వారికి తెలియదు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లాగా మోడల్ స్కూల్ టీచర్లు కూడా విద్యాశాఖ కిందే పనిచేస్తున్నారు. కానీ వాళ్ల లాగా వీరికి సమయానికి వేతనాలు పడడంలేదు. జూలై నెల జీతం ఇప్పటివరకు ఇంకా అందనేలేదుప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లలో 2,800 మంది వరకు టీచర్లు పనిచేస్తున్నారు. వీరిలో ప్రిన్సిపాళ్లు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు, ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్లు ఉన్నారు. వీరంతా ఇతర ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల తరహాలో రెగ్యులర్ ఉద్యోగులే. ఈ పాఠశాలల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీ ష్ అందుతోంది.అప్పటి యూపీఏ ప్రభుత్వంలో 2013లో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. 2013 నుంచి ఇప్పటివరకు ఇందులో పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలు టైంకి అందడంలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం




చేస్తున్నారు. ప్రతినెలా 10 నుంచి 15వ తేదీ వరకు జీతాలు జమవుతున్నాయి. ఒక్కో సారి 20వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. గత పన్నెండేళ్ల నుంచి ఇదే తంతు.ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలిస్తున్నామన్న సర్కారు హామీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అమలుకు నోచుకోవడంలేదు. ఈ నెలలో అసలే హాలిడేలు, పండగలు ఎక్కువగా ఉన్నాయి. ఈనెల 8న వరలక్ష్మీ వ్రతం. ఆ రోజు ఆప్షనల్ హాలిడే. 9వ తేదీన రెండో శనివారం, రాఖీ పండగ ఉంది. ఇది ఎంతో ప్రత్యేకం. ఈ రోజు ఎన్నో అవసరాలు, ఖర్చులు ఉంటాయి. ఇక ఈనెల 10న ఆదివారం. ఒకవేళ వేతనాలు ఇవ్వాల్సి వస్తే నేడు లేదా రేపు ఇవ్వాల్సి ఉంటుంది.లేదంటే ఈనెల 11 నుంచి 15లోపు తర్వాతనే. అప్పుడు కూడా కుదరకుంటే ఇక 20 వరకు వేచి చూడాల్సిందే. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న శ్రీకృష్ణాష్టమి ఉంది. ఇలా ఈనెలలో పండుగలుండటంతో కుటుంబ అవసరాల కోసం వేతనాలు వస్తాయో లేదోనని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు సరైన వేళకు రాక.. బ్యాంక్ ఈఎంఐలు చెల్లించలేక, చెక్‌బౌన్స్ అయి, సిబిల్ స్కోర్ పడిపోయి మోడల్ స్కూళ్ల టీచర్లు అవస్థలు పడుతున్నారు.ఇతర ఉపాధ్యాయులు, అధ్యాపకుల తరహాలో మేము రెగ్యులర్ ఉపాధ్యాయులమైనా ఇప్పటివరకు మాకు వేతనాలు అందలేదు. 2013 నుంచి సమయానికి వేతనాలు అందడంలేదు. ఈఎంఐలు కట్టలేక 90 శాతం మంది ఉపాధ్యాయుల సిబిల్ స్కోర్ పడిపోయింది. బ్యాంకులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలేదు. రుణాలు ఇస్తలేరు.మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 010 పద్దు కింద తమను చేర్చి ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఇలా ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఒక్క రూపాయి కూడా మాకు ఎక్కువ రాదు. ఏపీలో మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వారికి ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నారు. మనదగ్గర కూడా మెర్జ్ చేయాలి. లేదంటే ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సెప్టెంబర్‌లో ఉద్యమానికి సిద్ధమవుతాం.

# నిజమైన ఫామ్ హౌస్ కత

**హైదరాబాద్, ఆగస్టు 6:**అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కు పంపించారు. ఇన్ని రోజులపాటు తనకు అవకాశం కల్పించినందుకు కేసీఆర్ కు బాలరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. కాళేశ్వరం, కవిత వ్యవహారం వంటి వాటితో తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న కేసీఆర్ కు బాలరాజు పంపించిన లేఖ వ్యవహారం మరో కొత్త తలనొప్పి తీసుకొచ్చింది.బాలరాజు ఉద్యమ నాయకుడిగా కొనసాగాడు. అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిచాడు. అయితే భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఫామ్ హౌస్ ఎపిసోడ్లో బాలరాజు కూడా ఉన్నారు. ఎమ్మెల్యే లు పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, రేగా కాంతారావు ను భారతీయ జనతా పార్టీలో చేర్పించాలని.. కొంతమంది వ్యక్తుల ప్రయత్నించారని.. దీనికోసం డబ్బులు కూడా ఎరవేశారని అప్పట్లో భారత రాష్ట్ర సమితి గత్తరగత్తర చేసింది. సరిగ్గా మునుగోడు ఉప ఎన్నికల ముందు ఈ ఎపిసోడ్ ను తెరపైకి తెచ్చింది. పైగా ఆ ఎమ్మెల్యేలను ప్రగతిభవన్లోనే ఉంచుకున్నారు. వారికి మీడియాతో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. చివరికి మునుగోడు ఉప ఎన్నికల ప్రచార సమయంలో వారిని ప్రజల ముందుకు తీసుకొచ్చాడు కేసీఆర్. వారిని తెలంగాణ హీరోలుగా అభివర్ణించాడు. ఈ పాచిక మునుగోడు ఉప ఎన్నికల వరకే పనిచేసింది. ఆ తర్వాత ఈ వ్యవహారం కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్ళింది. పైగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని సర్వోన్నత న్యాయస్థానం తప్పు పట్టింది.మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. ఈ వ్యవహారాన్ని భారత రాష్ట్ర సమితి కావాలని పక్కన



పెట్టింది. 2023 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడంతో.. అప్పటి ఫామ్హౌస్ ఎపిసోడ్ గురించి మాట్లాడే వారే కరువయ్యారు. ఇక ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్న గువ్వల బాలరాజు ఇప్పుడు కమలం పార్టీ కడువా కప్పుకోబోతున్నారు. పైలట్ రోహిత్ రెడ్డి కూడా కమలం పార్టీలో చేరబోతున్నారు. అయితే రేగా కాంతారావు కమలం పార్టీలో చేరుతారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. అయితే నాటి ఫామ్ హౌస్ ఎపిసోడ్లో కీలకంగా ఉన్నవారిలో ఇప్పటికే ఇద్దరు కమలం పార్టీలో చేరబోతున్నారు. ఇది ఒక రకంగా భారత రాష్ట్ర సమితికి ఇబ్బందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు కేసీఆర్ కావాలని తన వ్యక్తులను భారతీయ జనతా పార్టీలోకి పంపిస్తున్నాడనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వీటి సంగతి ఎలా ఉన్నప్పటికీ. భారత రాష్ట్ర సమితి నుంచి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇలా కీలక నాయకులు వెళ్లిపోవడం మాత్రం ఇబ్బందికరమైన పరిణామమే.

# స్త్రీలను గౌరవించడం నేర్చుకోండి..

**కాంగ్రెస్ నేతలకు మెతుకు ఆనంద్ వార్నింగ్**

**వికారాబాద్ :** అందాల పోటీలు పెట్టడం కాదు ముందు స్త్రీలను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. నిన్న మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయిన భార్య : తీవ్ర మనస్తాపంతో భర్త ఆత్మహత్య



**మందమర్రి:**మందమర్రి 2వ జోన్ లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి..

**వివరాల్లోకి వెళ్ళితే..**

మృతుని అన్న శనిగారపు సాగర్ తెలిపిన వివరాల ప్రకారం...తన తమ్ముడు అయినా శనిగారపు కార్తీక్ అనే వ్యక్తి కి 2018 వ సంవత్సరంలో హనుమకొండకు చెందిన లాస్య అను అమ్మాయితో వివాహం జరిగింది..ప్రస్తుతం ఒక బాబు మరియు పాప అయితే గత నెల రోజుల నుండి వారి ఇరువురి భార్యాభర్తలకు గొడవలు జరిగి తన భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయి నెలరోజులు నుండి తన తల్లి గారి ఇంట్లో ఉంటుందని దీంతో తీవ్ర మనస్తాపం చెందిన కార్తీక్ ప్రతిరోజు ఆమె గురించి బాధపడుతూ నిన్న మధ్యాహ్నం 3.00 గంటలకు కూడా తన కుటుంబ సభ్యులతో నా భార్య ఇంటికి రావడం లేదు అని చెప్పుకొని బాధపడి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నాడని ఆ తర్వాత వారు ఎన్నిసార్లు అతనికి ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయలేదని ...ఈ క్రమంలో తన అన్నయ్య శనిగారపు సాగర్ మరియు అతని భార్య నిత్యాను తీసుకొని తమ్ముడి ఇంట్లోకి వెళ్లి డోర్ తీసి చూడగా తన తమ్ముడు అయిన కార్తీక్ ఫ్యాన్ కి ఉరివేసుకొని ఉన్నాడని వెంటనే అతడిని మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడని తెలిపారు..అప్పటికే అతని తమ్ముడు కార్తీక్ చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించినట్లుగా తెలిపారు.. మృతునికి కొడుకు ఆర్యన్ 7 సంవత్సరాలు కూతురు ఆరాధ్య 5 సంవత్సరాలు ఉన్నారు..మృతుని అన్న సాగర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ మజీద్ ఖాన్ తెలిపారు....

# సినిమా





## మరీ ఇంత 'మాస్' ఏంటి రాజా



స్టార్ హీరోల సినిమాల్లో ఎంత మాస్ కోసమైనా సరే కొన్ని పరిమితులు పెట్టుకోవాల్సిందే. లేదంటే సోషల్ మీడియా యుగంలో కామెంట్లు తప్పవు. ప్రతిదీ శల్యపరీక్షకు గురవుతున్న ట్రెండ్ లో జాగ్రత్తగా ఉంటేనే నెగటివిటీ చేరకుండా ఉంటుంది. తాజాగా రవితేజ మాస్ జాతర నుంచి కొత్త సాంగ్ 'ఓలే ఓలే గుంట నీ అయ్యకాడ ఉంటా' రిలీజయ్యింది. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటకు భాస్కర్ యాదవ్ సాహిత్యం అందించారు. ఏదో క్యాచీ పదాలతో ప్రాసల కోసం పాకులాడితే తప్పు లేదు కానీ మరీ ఊర నాటు స్టైల్ లో నీ యమ్మ, అక్క, తల్లి, చెల్లి, ఉంటా తింటా పంటా అంటూ ఏదేదో రాసేసి వాయిద్యాలతో హోరెత్తించేశారు. దీని మీద మ్యూజిక్ లవర్స్ నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తోంది. ధమాకా కాంబినేషన్ కావడంతో అంచనాలు మాములుగా లేవు. సాధారణంగా రవితేజ, శ్రీలీల డాన్స్ చేస్తుంటే ఆ ఎనర్జీ చూసేందుకు రెండు కళ్ళు చాలవు. పల్సర్ బైక్, దించక్ దించక్, దండడ్ కడియాల్ పాటలు అంత పెద్ద హిట్టవ్వడానికి కారణం వీళిద్దరి కెమిస్ట్రీనే. కానీ ఇప్పుడీ ఓలే ఓలేలో పదాల డామినేషన్ వల్ల ఆ జంట డాన్స్ పూర్తిగా ఎంజాయ్ చేయలేని పరిస్థితి. ఇలాంటి పాటలు రాయడానికి స్పెషలిస్ట్ గా పేరున్న కాసర్ల శ్యామ్ ని కాకుండా భాస్కర్ యాదవ్ని ఎంచుకోవడం వెనుక ఉద్దేశం ఏదైనా మిక్స్ రెస్పాన్స్ కు ఇదీ కారణమే. దీనికి సమర్థింపుగా ఎలాంటి సమాధానం వస్తుందనేది పక్కనపెడితే వైరల్ ప్రపంచంలో ఇలాంటివి హిట్ అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. పాట సంగతి అటుంచితే ఆగస్ట్ 27 విడుదలకు మాస్ జాతర రెడీ అవుతోంది.

## కింగ్డమ్ లెక్క ఎక్కడ తప్పుతోంది



గత సినిమాలు ది ఫ్యామిలీ స్టార్, లైగర్ తో పోలిస్తే కింగ్డమ్ మెరుగ్గానే అనిపించుకుంది. అయితే యునానిమస్ టాక్ తెచ్చుకోవడానికి అది సరిపోలేని వైనం కలెక్షన్లలో కనిపిస్తోంది. సోమవారం ఆక్యుపెన్సీలు తగ్గడం సహజమే అయినా ఆశించిన దానికన్నా తక్కువ స్థాయిలో కింగ్డమ్ నెంబర్లు పడిపోవడం అభిమానుల్లో ఖంగారు కలిగిస్తోంది. ఆదివారం మంచి అంకెలు నమోదు చేసినప్పటికీ యానిమేషన్ మూవీ మహావతార్ నరసింహను ఓవర్ టేక్ చేయలేకపోవడం చూస్తే అన్ని వర్గాలను కింగ్డమ్ మెప్పించలేదనే వాస్తవం తేటతెల్లమవుతోంది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు టీమ్ ఇంటర్వ్యూలు ఇస్తున్నా పనవ్వడం లేదు. ముఖ్యంగా సెకండాఫ్ మీద వచ్చిన ఫీడ్ బ్యాక్ కింగ్డమ్ మొత్తం ఫలితాన్ని శాసిస్తోంది. నిర్మాత నాగవంశీ పెట్టుకున్న నమ్మకం పూర్తి స్థాయిలో నెరవేరేలా లేదు. మొదటి రోజు ఓపెనింగ్స్, రివ్యూలు చూసి విజయ్ దేవరకొండకు హిట్టు దక్కిందని సంబర పడ్డ అభిమానులకు ఆ ఆశ అట్టే నిలవలేదు. అయితే ఈ వారం చెప్పుకోదగ్గ పెద్ద రిలీజులు లేకపోవడంతో ఇంకో వీకెండ్ రూపంలో మరో అవకాశం వెయిట్ చేస్తోంది. ఇక్కడ రెండు అడ్డంకులున్నాయి. అతడు రీ రిలీజ్ పెద్ద ఎత్తున ట్రెండయ్యేలా ఉంది. ఖలేజా, మురారి రేంజ్ రెస్పాన్స్ ఉంటే మాత్రం కింగ్డమ్ వారాంతం ఆశలు గల్లంతవుతాయి. ఇంకోవైపు మహావతార్ నరసింహ అప్పుడు కూడా శాంతించేలా లేదు. థియేటర్లో చూడాలని వెయిట్ చేస్తున్న ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. మొన్న శని ఆదివారాలు టికెట్లు దొరక్క నిరాశ పడిన సంఖ్య లక్షల్లో ఉంది. వాళ్లంతా నెక్స్ సండే నాడు ఖచ్చితంగా చూస్తారు. సో కింగ్డమ్ కు ఇవి ప్రతిబంధకాలుగా మారతాయి.

## ఈ వీకెండ్ మహేష్‌కేనా?



టాలీవుడ్లో వరుసగా రెండు వారాలు మంచి క్రేజున్న సినిమాలు రిలీజయ్యాయి. జులై 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చిత్రం 'హరిహర వీరమల్లు' రిలీజైంది. తర్వాతి వారం విజయ్ దేవరకొండ మూవీ 'కింగ్డమ్' సందడి చేసింది. ఈ రెండు చిత్రాలూ వీకెండ్ వరకు మంచి వసూళ్లే సాధించాయి. మరోవైపు కన్నడ అనువాదం అయిన యానిమేషన్ మూవీ 'మహావతార నరసింహ' వీకెండ్, వీక్ డేస్ అని తేడా లేకుండా మంచి వసూళ్లు సాధిస్తూ దూసుకెళ్తోంది. పవన్ సినిమా థియేటర్ల నుంచి దాదాపుగా లేచిపోయింది. విజయ్ మూవీ కూడా వీకెండ్ తర్వాత వీక్ అయింది. ఇక ఈ వారాంతం విషయానికి వస్తే.. తెలుగు నుంచి చెప్పుకోదగ్గ సినిమాలేవీ రిలీజయ్యేలా కనిపించడం లేదు. కన్నడ అనువాద చిత్రం 'సు ఫ్రమ్ సో'ను మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తోంది కానీ.. ప్రస్తుతానికైతే దానికి పెద్దగా బజ్ లేదు. రిలీజ్ తర్వాత కథ మారుతుందేమో చూడాలి. మరి ఈ వారానికి బాక్సాఫీస్ లీడర్‌గా నిలిచే సినిమా ఏది అంటే.. కొత్త సినిమాలేవీ కాదు, 20 ఏళ్ల కిందటి చిత్రం కావచ్చు అనే అంచనాలు కలుగుతున్నాయి. ఆ సినిమానే.. అతడు. టాలీవుడ్లో రీ రిలీజ్ ట్రెండుకు మంచి ఊపు తెచ్చినవి మహేష్ బాబు సినిమాలే. పోకిరి, ఒక్కడు, మురారి, ఖలేజా లాంటి సినిమాలు ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచేలా వసూళ్లు సాధించాయి.

## ఆగని మృణాల్ ఫ్లాపుల పరంపర



సీతారామం, హాయ్ నాన్న చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన బాలీవుడ్ భామ.. మృణాల్ ఠాకూర్. ఐతే గత ఐదారేళ్లలో ఈ రెండూ తప్పితే ఆమె ఖాతాలో చెప్పుకోదగ్గ విజయాలు లేవు. ముఖ్యంగా తాను కథానాయికగా ఎదిగిన బాలీవుడ్లో ఆమెకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 2019లో హృతిక్ రోషన్ మూవీ 'సూపర్ 30'తో బ్రేక్ అందుకున్న మృణాల్.. ఆ తర్వాత బాలీవుడ్లో ఒక్క సక్సెస్ కూడా అందుకోలేకపోయింది. బాట్లా హౌస్, తూఫాన్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా%ా% ఇలా వరుసగా పరాజయాలు ఎదుర్కొంది. తాజాగా మృణాల్ ఖాతాలో మరో డిజాస్టర్ జమ అయింది. అదే.. సన్నాఫ్ సర్దార్-2. అజయ్ దేవగణ్ హీరోగా నటించిన ఈ చిత్రం గత శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రి రిలీజ్ బజ్ కూడా పెద్దగా లేకపోవడం వల్ల ఈ సినిమాకు ఓపెనింగ్స్ కరవయ్యాయి. 50 పర్సంట్ ఆఫర్ పెట్టినా కూడా తొలి రోజు థియేటర్లలో జనం కనిపించలేదు. దీనికి తోడు సినిమాకు డివైడ్ టాక్ రావడంతో వీకెండ్లో కూడా సినిమా చెప్పుకోదగ్గ వసూళ్లు సాధించలేకపోయింది. వీక్ డేస్ వచ్చేసరికి థియేటర్లు ఖాళీ అయిపోయాయి. చాలా త్వరగా సినిమా డిజాస్టర్ అని తేలిపోయింది. తన సొంత ఇండస్ట్రీలో ఓ హిట్ కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న మృణాల్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తెలుగులోనూ చివరగా మృణాల్ నటించిన 'ఫ్యామిలీ స్టార్' డిజాస్టర్ అయింది. దీంతో ఇక్కడ కూడా ఆమె కెరీర్ కొంచెం స్లో అయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ అడివి శేష్‌కు జోడీగా నటిస్తున్న 'డెకాయిట్' మూవీ మీదే ఉన్నాయి. మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తాడని పేరున్న శేష్.. ఆమెకు ఓ హిట్ ఇస్తాడనే ఆశలున్నాయి.

## పరశురాముడి విశ్వరూపానికి పూనకాలు ఖాయం



మహావతార్ నరసింహ అంచనాలకు మించి బ్లాక్ బస్టర్ కావడం ఇండస్ట్రీ వర్గాలను నివ్వెరపరుస్తోంది. క్రేజీ ప్యాన్ ఇండియా మూవీస్ హరిహర వీరమల్లు, కింగ్డమ్ లను దాటుకుని మరీ భీభత్సం చేయడం ఎవరూ ఊహించనిది. ఒక యానిమేషన్ మూవీ వంద కోట్లకు పైగా వసూలు చేస్తుందని ఎవరు గెస్ చేస్తారు. ఎలాంటి ప్రమోషన్లు లేకుండా కేవలం మౌత్ పబ్లిసిటీతో ఇంత సక్సెస్ కావడం కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. దర్శకుడు అశ్విన్ కుమార్, ప్రొడక్షన్ పార్ట్ నర్ హొంబాలే ఫిలిమ్స్ కి ఇది జాక్ పాట్ గా మారింది. ఈ సిరీస్ లో నెక్స్ వస్తున్న సినిమా మహావతార్ పరశురామ. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. శ్రీమహావిష్ణువు దశావతారాలలో పరశురాముడు ఆరోది. త్రేతాయుగం ఆరంభంలో ఉద్భవిస్తాడు. కుల అధికార మదంతో విర్రవీగుతున్న క్షత్రియులను అంతమొందించిన చరిత్ర ఆయనది. భార్గవరాముడు, జమదగ్ని అనే మారుపేర్లు ఉంటాయి. పరశురాముడికి రామాయణ, మహాభారతం రెండు ఇతిహాసాలతోనూ సంబంధం ఉంది. శివ ధనుస్సును విరిచినందుకు రాముడిపై యుద్ధం ప్రకటించడం, ఆ తర్వాత శాంతించి విష్ణుచాపాన్ని అందించడం పురాణాల్లో ఉంది. భారతంలో కర్ణుడు, భీష్ముడు, ద్రోణాచార్యుడు ముగ్గురు అతిరథమహారథులకు పరశురాముడు గురువు. చెప్పుకుంటూ పోతే చాలా పెద్ద వీరోచిత గాథ అవుతుంది. ఇప్పటిదాకా సినిమాల్లో ఎవరూ పరశురాముడిని హీరోగా చేసి సినిమాలు తీయలేదు. ఒక భాగంగా చూపించడమో లేదా టైటిల్ గా వాడుకోవడమో తప్పింది తన గొప్పదనాన్ని చాటే ప్రయత్నాలు పెద్దగా జరగలేదు. ఇప్పటి తరానికి అది తెలిసేలా స్క్రిప్ట్ సిద్ధం చేశారని సమాచారం.

## చిరంజీవిని కలిసిన నిర్మాతలు



సినీ కార్మికుల బంద్‌పై చర్చించడానికి తెలుగు చిత్ర పరిశ్రమ నిర్మాతలంతా కలిసి చిరంజీవిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వేతనాల పెంపు వి వాదం, యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకున్న నిర్ణయాలను చిరంజీవికి వివరించారు. డి.సురేష్ బాబు, అల్లు అరవింద్, దామోదర్ ప్రసాద్, సి.కల్యాణ్, సుప్రియ, మైత్రీ రవి త దితరులు మెగాస్టార్‌ను కలిసి మాట్లాడారు. అనంతరం సి.కళ్యాణ్ మాట్లాడుతూ "నిర్మాతలు అందరం చిరంజీవిని కలిశాము. సమస్యలు వివరించాము. ఈ సందర్భంగా షూ టింగ్స్ ఆగడం బాధాకరమని ఆయన అన్నారు. మీ వైపు విన్నాను, ఫెడరేషన్ వాళ్ల వర్ష న్ కూడా వినాలన్నారు. రెండు, మూడు రో జులు ఎదురుచూద్దాం. మీరు సమస్యను సా మరస్యపూర్వకంగా పరిష్కరించుకోండి. లే కుంటే తాను జోక్యం చేసుకుంటానన్నారు"అని తెలిపారు. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ "నిర్మాత లేకుంటే సినిమా లేదు, కార్మికులు లేకుండా సినిమా పూర్తికాదు. చిరంజీవి, పవన్ కల్యాణ్‌లకు అందరు కావాలి. చిత్ర పరిశ్రమలో వేతనాల వివాదం ఎప్పుడు ఉండేదే. ఆ హడావిడి కొద్దిరోజులే ఉంటుంది. మళ్లీ సద్దుమణుగుతుందనే విషయం అందిరికీ తెలిసిందే. చిత్ర పరిశ్రమకు స్కిల్ డెవలప్‌మెంట్ అవసరం. అది ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉంటేనే బావుంటుంది"అని అన్నారు. ఇక మరోవైపు సినీ కార్మికుల ఆందోళనపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించా రు. "కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో బతకాలంటే వారికి జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన త ర్వాత కార్మికులతో మాట్లాడతాను. ఈ అం శాలన్నిటిని కూడా దిల్ రాజుకు అప్పగించాము, ఆయన చర్చిస్తున్నారు"అని మంత్రి తెలిపారు. నిర్మాతలు పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు.. టికెట్ల ధరలు పెంచేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది.. కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై నిర్మాతలు చర్చించి నిర్ణయం తీసుకోవాలని ఆయ న ఈ సందర్భంగా అన్నారు.

## 'ఎగరేరు నీ రెక్కలే..'


'సినిమా బండి' ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజరు డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'ఎగరేరు నీ రెక్కలే..' పాటని రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా ఉన్నాయి. రితేష్ జి రావు తన వోకల్స్‌తో మెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌లో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్‌గా చాలా గ్రాండ్‌గా ఉండటంతో ఈ సాంగ్ ఇన్‌స్టంట్‌గా హిట్ అయ్యింది. ఈ నెల 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.



# క్రీడలు



## చెత్త రికార్డులకే చిరాకు పుట్టించిన టీమిండియా ప్లేయర్



మొదటి బంతికే పరుగు తీయడం, వికెట్ తీయడం ద్వారా తమ అరంగేట్ర క్షణాన్ని ప్రత్యేకంగా మార్చుకున్న క్రికెటర్లు చాలా మంది ఉన్నారు. కానీ, మొదటి పరుగు లేదా వికెట్ కోసం చాలా కాలం వేచి ఉండాల్సిన ఆటగాళ్లు కూడా ఉన్నారని మీకు తెలుసా. ఏకంగా 9 ఇన్నింగ్స్‌లు, 10 టెస్ట్ మ్యాచ్‌లలో 588 బంతులు వేసిన తర్వాత తన తొలి టెస్ట్ వికెట్‌ను సాధించిన ఓ టీమిండియా ప్లేయర్ ఉన్నాడని మీకు తెలుసా. తన దేశం తరపున క్రికెట్ ఆడటం అనేది ఏ క్రికెటర్‌కైనా కల. అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి పరుగు, తొలి వికెట్ తీయడం ఇంకా ప్రత్యేకమైనది. తొలి బంతికే పరుగు, వికెట్ తీయడం ద్వారా తమ తొలి క్షణాన్ని ప్రత్యేకంగా మార్చుకున్న క్రికెటర్లు చాలా మంది ఉన్నారు. కానీ, తొలి పరుగు లేదా వికెట్ కోసం చాలా కాలం వేచి ఉండాల్సిన ఆటగాళ్లు కూడా ఉన్నారు. ఈ ఎపిసోడ్‌లో, భారతదేశం తరపున కూడా ఒకరి పేరు ఉంది. ఈ మాజీ భారత ఆటగాడు తన తొలి వికెట్ కోసం సంవత్సరాలు వేచి ఉండాల్సి వచ్చింది. నిజానికి, మనం ఇక్కడ మాట్లాడుతున్న క్రికెటర్ ఎ.జి. కృపాల్ సింగ్, ఆయన భారత క్రికెట్ జట్టు తరపున 14 టెస్టులు ఆడారు. 1933 ఆగస్టు 6న మద్రాసులో జన్మించిన ఎ.జి. కృపాల్ సింగ్ 1955లో భారతదేశం తరపున అరంగేట్రం చేసి 1964లో తన అంతర్జాతీయ కెరీర్‌లో చివరి టెస్ట్ ఆడాడు. అతని తొలి మ్యాచ్ బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. దీనిలో అతను న్యూజిలాండ్‌పై అజేయ సెంచరీ సాధించడం ద్వారా తన కెరీర్‌ను ప్రారంభించాడు. కానీ అతను తన మొదటి టెస్ట్ వికెట్ కోసం 10 టెస్ట్ మ్యాచ్‌ల కోసం వేచి ఉండాల్సి వచ్చింది. 9 ఇన్నింగ్స్‌లు, 10 టెస్ట్ మ్యాచ్‌లలో 588 బంతులు వేసిన తర్వాత అతను టెస్ట్ క్రికెట్‌లో తన వికెట్‌ను పొందాడు. ఇది ఏ బౌలర్ అయినా తన మొదటి వికెట్ కోసం తీసుకున్న అత్యధిక బంతులలో అవాంఛనీయ రికార్డు. 1961-62లో ఇంగ్లాండ్‌తో జరిగిన మూడవ టెస్ట్‌లో అతను తన మొదటి వికెట్ తీసుకున్నాడు. ఎ.జి. కృపాల్ సింగ్ క్రికెట్ ను వారసత్వంగా పొందాడు. అతని పూర్తి పేరు అమృత్ సర్ గోవింద్ సింగ్ కృపాల్ సింగ్. అతను దూకుడుగా ఉండే బ్యాట్స్ మాన్, అద్భుతమైన ఆఫ్ స్పిన్నర్. అతని తండ్రి ఎ.జి. రామ్ సింగ్ కూడా ఒక క్రికెటర్, అతనికి భారతదేశం తరపున ఆడే అవకాశం ఎప్పుడూ రాలేదు. ఇది మాత్రమే కాదు, ఎ.జి. కృపాల్ సింగ్ సోదరుడు మిల్కా సింగ్ కూడా ఒక క్రికెటర్. మిల్కా సింగ్ భారతదేశం తరపున నాలుగు టెస్టులు మాత్రమే ఆడగలిగాడు. దీనితో పాటు, కృపాల్ మరొక సోదరుడు, అతని ఇద్దరు కుమారులు, అతని కుమార్తె, మేనల్లుడు కూడా ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో చురుకుగా ఉన్నారు.

## 100 బంతుల్లో ఊహించని ఉపద్రవం..



ది హండ్రెడ్ ఉమెన్స్ కాంపిటీషన్ తొలి మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ గ్రేస్ హారిస్ బ్యాట్ రెచ్చిపోతోంది. లండన్ స్పిరిట్ జట్టు తరపున ఆడుతున్న హారిస్, లార్డ్స్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్‌తో జరిగిన మ్యాచ్‌లో విజృంభించిన ఆమె 42 బంతుల్లో 89 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడి, లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 176 పరుగులు చేయడంలో సహాయపడింది. 'హండ్రెడ్ ఉమెన్స్ కాంపిటీషన్' మొదలైంది. లండన్‌లో జరిగిన ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ కనిపించింది. నిజానికి, ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ గ్రేస్ హారిస్ బౌలర్లకు బ్యాట్‌తో గుణపాఠం నేర్పింది. లండన్ స్పిరిట్ జట్టు తరపున ఆడుతున్న హారిస్, ఓవల్ ఇన్విన్సిబుల్‌తో జరిగిన మ్యాచ్‌లో లార్డ్స్‌లో ఈ తుఫాను బ్యాటింగ్ చేసింది. ఆమె 42 బంతుల్లో 89 పరుగులతో అజేయంగా ఇన్నింగ్స్ ఆడింది. దీని కారణంగా లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 176 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు 100-100 బంతులు ఆడతారనే సంగతి తెలిసిందే. లండన్ స్పిరిట్ మొదట బ్యాటింగ్ చేసింది. జట్టు 40 పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడంతో ఆరంభం బాగాలేదు. ఆ తర్వాత, నంబర్ త్రీ, ఫోర్త్ బ్యాటర్స్ కార్డెలియా గ్రిఫిత్, గ్రేస్ హారిస్ బౌలర్లను ఓ రేంజ్‌లో ఉతికారేశారు. గ్రిఫిత్ 29 బంతుల్లో 50 పరుగులు చేయగా, హారిస్ బ్యాట్ ఇన్నింగ్స్ చివరి వరకు అజేయంగా నిలిచింది. గ్రిఫిత్ 6 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టింది. అదే సమయంలో, హారిస్ నాటౌట్‌గా నిలిచి 42 బంతుల్లో 89 పరుగులు చేసింది. ఆమె ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసింది.

కార్డెలియా గ్రిఫిత్, గ్రేస్ హారిస్‌ల హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ ఆధారంగా లండన్ స్పిరిట్ జట్టు 100 బంతుల్లో 5 వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఈ జట్టు బ్యాటర్స్ ఇన్నింగ్స్‌లో మొత్తం 15 ఫోర్లు, 8 సిక్సర్లు బాదడంతో ఓవల్ ఇన్విన్సిబుల్‌కు 177 పరుగుల విజయ లక్ష్యం లభించింది. లండన్ స్పిరిట్ జట్టు తరపున జార్జియా రెడ్‌మైన్ (0), కిరా చాట్లీ (19), చార్లీ నాట్ (1), డేనియల్ గిబ్సన్ (2) రాణించలేదు. ఐసీ వాంగ్ 2 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఓవల్ ఇన్విన్సిబుల్ బౌలింగ్‌ను పరిశీలిస్తే, మారిజాన్ కాప్, తాష్ ఫారాంట్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మారిజాన్ 20 బంతుల్లో 23 పరుగులు ఇచ్చి ఈ వికెట్లు పడగొట్టగా, తాష్ 20 బంతుల్లో 39 పరుగులు ఇచ్చాడు. వీటితో పాటు, రైనా మెక్‌డొనాల్డ్ 20 బంతుల్లో 20 పరుగులు ఇచ్చాడు. కానీ ఎటువంటి విజయం సాధించలేదు. ఫోబ్ ఫ్రాంక్లిన్ 10 బంతుల్లో 24 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. సోఫియా స్మాలీ ఒక వికెట్ పడగొట్టగా, అమండా వెల్లింగ్టన్ ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. అమాండా అత్యంత ఖరీదైనదిగా నిరూపితమైంది. ఆమె 15 బంతుల్లో 38 పరుగులు ఇచ్చింది.

## గంభీర్ తీసుకున్న ఆ నిర్ణయం సరైనదే



టెండూల్కర్-ఆండర్సన్ టెస్ట్ సిరీస్‌ని టీం ఇండియా డ్రా చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఆఖరి టెస్ట్‌లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో 6 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. అయితే ఈ టెస్ట్ విజయం తర్వాత అభిమానులు, మాజీలు సిరాజ్‌ని పొగడ్తలతో ముంచెత్తారు. ఆ తర్వాత తొలిసారి టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన శుభ్‌మాన్ గిల్‌ని మెచ్చుకున్నారు. చాలా తక్కువ మంది భారత విజయం వెనుక ఉన్న కోచ్ గౌతమ్ గంభీర్ శ్రమను గుర్తించారు. ఈ సిరీస్‌కి ముందు భారత్ ఆడిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లలో పేలవ ప్రదర్శనే చేసింది. స్వదేశంలో కివీస్‌తో చిత్తుగా ఓడిన టీం ఇండియా.. ఆ తర్వాత బోర్డర్-గావాస్కర్ ట్రోఫీలో కూడా ఓడిపోయింది. దీంతో గంభీర్ కోచ్ పదవి పోయినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ, టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీలో భారత్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో సిరీస్‌ని చేజార్చుకోలేదు. దీంతో గంభీర్ కోచింగ్‌పై ప్రశంసలు వస్తున్నాయి. తాజాగా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ గంభీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కోచ్‌గా ఈ సిరీస్‌లో గౌతమ్ గంభీర్ తీసుకున్న నిర్ణయాలు సరైనవే అని కైఫ్ అన్నారు. "బుమ్రా ఆడిన పక్షంలో కుల్దీప్‌ని జట్టులోకి తీసుకోవాలని మనం అంతా అనుకున్నాం. కానీ, గౌతమ్ గంభీర్ దృష్టంతా బ్యాటింగ్ డెప్త్‌పై పెట్టాడు. 8వ స్థానం వరకూ బ్యాటింగ్ చేసే సత్తా ఉండే వాళ్లు ఉండాలని అతను జట్టును సిద్ధం చేశాడు. ఈ క్రమంలోనే రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లు ఎలా ఆడారో మనమంతా చూశాము. బ్యాటింగ్‌లో డెప్త్ ఉండటం వల్లే అది సాధ్యమైంది. దీని కారణంగానే మనం సిరీస్‌ని డ్రా చేసుకోగలిగాం. ఆ విషయంలో గంభీర్ తీసుకున్న నిర్ణయం సరైనదే. ప్రస్తుతం టీం ఇండియా అంతగా అనుభవం లేని ఆటగాళ్లతో నిండి ఉంది. ఇలాంటి సమయంలో కోచ్‌గా గంభీర్‌పై ఎంత ఒత్తిడి ఉంటుందో అర్థం చేసుకోగలను" అని కైఫ్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నారు.

## అందుకే సిరాజ్‌కి కోపం వచ్చింది:




ఓవల్ వేదికగా ఇంగ్లండ్‌తో ఉత్కంఠభరితంగా సాగిన ఐదో టెస్ట్‌లో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో విజయంతో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ని భారత్ 2-2 తేడాతో సమం చేసింది. అయితే ఐదో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ విజయానికి ఒక వికెట్ అవసరం ఉండగా.. ఇంగ్లండ్ బ్యాటర్ అట్కిన్సన్ కాసేపు టెన్షన్ పెట్టాడు. ఒక ఎండ్‌లో గాయంతో ఉన్న క్రిస్ వోక్స్ ఉండగా.. తానే స్ట్రైకింగ్ చేస్తూ.. ఇంగ్లండ్‌కి విజయాన్ని అందించేందుకు కృషి చేశాడు. కానీ, మొత్తానికి అతను సిరాజ్ బౌలింగ్‌లో ఔట్ కావడంతో భారత ఆటగాళ్లు ఊపిరి పీల్చుకున్నారు. అయితే చివరి వికెట్ తీసేందుకు భారత పేసర్ సిరాజ్ అన్ని విధాలుగా ప్రయత్నించాడు. ఒక సందర్భంలో భారత్‌కు వచ్చిన రనౌట్ అవకాశాన్ని కీపర్ ధృవ్ జురేల్ చేజార్చుకున్నాడు. అప్పుడు సిరాజ్ కాస్త కోపానికి గురయ్యాడు. అసలేం జరిగిందో కెప్టెన్ గిల్ మీడియాకు వివరించాడు. "వైడ్ యార్కర్ వేయాలని ముందే ప్లాన్ చేశాం. వోక్స్‌కి స్ట్రైక్ ఇవ్వకుండా అట్కిన్సన్ బ్యాటింగ్ చేస్తాడని తెలుసు. చివరి బంతికి సింగిల్ రాకుంటే వోక్స్ స్ట్రైక్‌కి వస్తాడు. కాబట్టి రన్ రాకుండా ఔట్ చేసేందుకు ముందే గ్లోవ్స్ తీసి ఉంచమని సిరాజ్, జురేల్‌తో చెప్పమన్నాడు. కానీ, నేను చెప్పేలోపే సిరాజ్ బౌలింగ్ వేయడం ప్రారంభించాడు. దాంతో రనౌట్ మిస్ అయింది. అందుకే అతనికి కోపం వచ్చింది. జురేల్‌కి ఎందుకు చెప్పలేదని సిరాజ్ ప్రశ్నించగా.. అక్కడ జరిగింది చెప్పాను. మాకు సిరాజ్‌పై పూర్తి నమ్మకం ఉంది. ఒక క్యాచ్ వదిలేసినంత మాత్రాన అతనిపై గౌరవం పోలేదు. అతను ఈ మ్యాచ్‌లో చేసిన కృషి అద్భుతం" అని గిల్ అన్నాడు.


## శిక్షకు ముందు 260 స్ట్రైక్ రేట్.. ఆ తర్వాత 320తో బీభత్సం..




శిక్షకు ముందు వైభవ్ సూర్యవంశీ తోటి ఆటగాడు 260 స్ట్రైక్ రేట్‌తో వీరవిహారం చేయగా.. శిక్ష తర్వాత 320 స్ట్రైక్ రేట్‌తో ఆడుతూ కనిపించాడు. బాధను మర్చిపోయి తన తుఫాన్ బ్యాటింగ్‌తో అలరించాడు. తన జట్టుకు కెప్టెన్‌గా ఉండటంతోపాటు ఇూూ 2025లో ఓ కళ్లు చెదిరే ఇన్నింగ్స్ ఆడాడు. శిక్ష పడిన తర్వాత ఒక వ్యక్తి ఇబ్బంది పడతాడు. కానీ, వైభవ్ సూర్యవంశీ తోటి ఆటగాడి కేసు కొంచెం భిన్నంగా ఉంది. అతను విలపించలేదు కానీ క్రికెట్ మైదానంలో తన బ్యాట్‌తో మరింతగా బయటపడ్డాడు. తన జట్టుకు కెప్టెన్‌గా ఉండటంతోపాటు ఇూూ 2025లో ఓ కళ్లు చెదిరే ఇన్నింగ్స్ ఆడాడు. ఇది మునుపటి మ్యాచ్‌లో అతని ఇన్నింగ్స్ కంటే చాలా డేంజరస్‌గా మారింది. అతను తన జట్టును గెలిపించిన తర్వాత మాత్రమే విశ్రాంతి తీసుకున్నాడు. ఇూూ లో వైభవ్ సూర్యవంశీ సహచరుడు నితీష్ రాణా గురించి మాట్లాడుతున్నాం. ఇద్దరూ ఒకే జట్టు రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడతారు. ఆగస్టు 5న ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ వర్సెస్ వెస్ట్ ఢిల్లీ లయన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఏమి జరిగిందో తెలుసుకుందాం. కానీ, దానికి ముందు, నితీష్ రాణాను ఎందుకు, ఏ కారణం చేత శిక్షించారో తెలుసుకుందాం? నితీష్ రాణా వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు కెప్టెన్. ఆగస్టు 4న ఈస్ట్ ఢిల్లీ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ గెలిచింది. కానీ ఆ విజయం తర్వాత, దాని కెప్టెన్ అంటే నితీష్ రాణా స్లో ఓవర్ రేట్‌కు దోషిగా తేలాడు. దీని కారణంగా, శిక్షగా, అతని మ్యాచ్ ఫీజులో 10 శాతం తగ్గించారు. ఈస్ట్ ఢిల్లీ రైడర్స్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో నితీష్ రాణా 15 బంతుల్లో 260 స్ట్రైక్ రేట్ తో 39 పరుగులు చేసి జట్టు విజయానికి దోహదపడ్డాడు. కానీ, స్లో ఓవర్ రేట్ శిక్ష అనుభవించిన తర్వాత, ఆగస్టు 5న తదుపరి మ్యాచ్ ఆడటానికి వచ్చినప్పుడు, అతను 260 వద్ద కాదు, ఏకంగా 320 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. చివరి వరకు అజేయంగా నిలిచిన నితీష్ రాణా 5 బంతుల్లో 16 పరుగులు చేసి తన జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ 8 వికెట్ల తేడాతో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌ను ఓడించింది. ఇది 2025 ఇూూలో వారికి వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 185 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, వెస్ట్ ఢిల్లీ లయన్స్ 15.4 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 186 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరపున నితీష్ రాణా ఆటను ముగించాడు. జట్టు ఓపెనింగ్ జోడీ ఆటను చివరి వరకు తీసుకెళ్లింది. ఓపెనింగ్ జోడీ క్రిష్, అంకిత్ 156 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. క్రిష్ 42 బంతుల్లో 67 పరుగులు చేయగా, అంకిత్ 46 బంతుల్లో 6 సిక్సర్లతో 96 పరుగులు చేశాడు.




# ఆరోగ్యం




## ఈ సూపర్‌ఫుడ్స్‌తో గుండె పదిలం



గతంలో, వయస్సు పెరిగే కొద్దీ గుండె జబ్బులు వచ్చేవి.. కానీ ఇప్పుడు వాటి ప్రభావం చిన్న వయస్సులోనే కనిపిస్తోంది. అటువంటి పరిస్థితిలో, కొన్ని ప్రత్యేక ఆహారాల సహాయంతో గుండె జబ్బులను నియంత్రించవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి లేదా ఉన్న సమస్యలను మెరుగుపరచడానికి ఏ సూపర్‌ఫుడ్ డైట్‌ను స్వీకరించాలి..? వేగవంతమైన జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కూర్చొని నిరంతరం పని చేసే అలవాటు వల్ల గుండె జబ్బులు వేగంగా పెరిగాయి. గతంలో, ఈ సమస్యలు వృద్ధులలో మాత్రమే కనిపించేవి, కానీ ఇప్పుడు యువత కూడా గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన మాంసం, అధిక ఉప్పు, చక్కెర వినియోగం, ధూమపానం, మద్యం వంటివి గుండెపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. దీనితో పాటు.. ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా గుండెను బలహీనపరుస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు శారీరక శ్రమకు దూరంగా ఉండి రోజంతా ఒకే చోట కూర్చోవడం లాంటి పరిస్థితులు ఉన్నాయి.. అయితే.. ఈ జీవనశైలి క్రమంగా కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెరను పెంచుతుంది. ఇది తరువాత గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతుంది. అందువల్ల, జీవనశైలిని మార్చడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చు. గుండె శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం.. ఇది శరీరం అంతటా రక్త ప్రసరణను అందిస్తుంది. గుండె బలహీనంగా లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు, అది శరీరంలోని ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది. అలసట, శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, తలతిరగడం వంటి సమస్యలు మొదట గుండె సమస్యల కారణంగా కనిపిస్తాయి. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయనప్పుడు, మెదడు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు కూడా ప్రభావితమవుతాయి. రక్త ప్రవాహం తగ్గడం వల్ల, ఆక్సిజన్, పోషకాలు అవయవాలకు చేరవు.. ఇది వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, గుండె ఆగిపోవడం, స్ట్రోక్ లేదా ఆకస్మిక గుండెపోటు వంటి తీవ్రమైన పరిస్థితులు కూడా సంభవించవచ్చు. అందుకే గుండెను సకాలంలో ఆరోగ్యంగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం, ఆహారంలో మార్పులు చేయడం చాలా ముఖ్యం. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ మీ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాల గురించి చెప్పారు. గుండె జబ్బులను నివారించడానికి ఆహారం అత్యంత ప్రయోజనకరమైన మార్గం. సరైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, గుండెలో అడ్డంకులు వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. అన్ని రకాల సీజనల్ పండ్లు -ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె సిరలను శుభ్రపరచడంలో సహాయపడతాయి. వాటిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది.. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. బాదం, వాల్‌నట్‌లలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి.. ఇవి గుండెకు మంచి పోషణనిస్తాయి. అవిసె గింజల్లో లిగ్నన్స్ - ఒమేగా-3 పుష్కలంగా ఉంటాయి.. ఇవి గుండె సిరల వాపును తగ్గిస్తాయి. టమోటాలు, బెర్రీలలో గుండెకు మేలు చేసే ఫైటోన్యూట్రియెంట్లు, లైకోపీన్ వంటి మూలకాలతో సమృద్ధిగా ఉంటాయి. మాంసాన్ని సోయా, టోఫు వంటి తక్కువ కొవ్వు పదార్థాలతో భర్తీ చేయండి.. ఇవి కొలెస్ట్రాల్‌ను పెంచవు. ఆలివ్ నూనెలో మోనో-శాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది గుండె నాళాలను సరళంగా, శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.

## ఈ లక్షణాలు నోటిలో కనిపిస్తే యమ డేంజర్!



ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. ప్రసిద్ధ రాక్ బ్యాండ్ జంక్‌యార్డ్‌కు చెందిన గాయకుడు డేవిడ్ రోచ్ 59 సంవత్సరాల వయసులో మరణించాడు. అతను తల, గొంతు, నోటిని ప్రభావితం చేసే స్క్వామస్ సెల్ కార్సినోమా అనే ప్రమాదకరమైన క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రాణాలు వదిలాడు. మొదట్లో, డేవిడ్ జ్వరం, దగ్గు గురించి మాత్రమే వైద్యులను సంప్రదించాడు. దానిని సాధారణ ఇన్ఫెక్షన్ అని భావించాడు. కానీ అతనికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. అది క్యాన్సర్ అని, అది కూడా ప్రమాదనకర స్థాయిలో ఉందని తేలింది. ఈ క్యాన్సర్ చాలా వేగంగా వ్యాపించింది. కొన్ని వారాల్లోనే డేవిడ్ పరిస్థితి క్షీణించింది. విచారకరమైన విషయం ఏమిటంటే, డేవిడ్ తన వివాహం తర్వాత రెండు వారాలకే ఈ వ్యాధి కారణంగా ఈ లోకాన్ని విడిచిపెట్టాడు.ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. లండన్‌లోని చెల్సియా-వెస్ట్‌మినిస్టర్ హాస్పిటల్‌లోని చర్మవ్యాధి నిపుణులు ఒకరు మాట్లాడుతూ, స్క్వామస్ సెల్ కార్సినోమా సాధారణంగా చర్మంపై సంభవిస్తుందన్నారు. చాలా తరచుగా సూర్యకాంతి లేదా హ్యూం వైరస్ కారణంగా అభివృద్ధి చెందుతుంది. కానీ ఇది గొంతు, నోరు, ఊపిరితిత్తులలో కూడా సంభవించవచ్చని చెప్పారు. క్యాన్సర్ లక్షణాల విషయానికి వస్తే, చర్మంపై నొప్పి, మింగడంలో ఇబ్బంది, గొంతులో గడ్డలు, నోటిలో రక్తస్రావం. మీరు ఈ లక్షణాలను మూడు వారాల కంటే ఎక్కువ కాలం ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోండి అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోటిలో లేదా నాలుకలో మూడు వారాలలోపు నయం కాని పుండ్లు లేదా పూతలు. నాలుక లేదా బుగ్గలపై ఎరుపు లేదా తెలుపు మచ్చలు కనిపించడం. పెదవి లేదా చిగుళ్ళపై నయం కాని ముద్ద.

నిరంతర గొంతు నొప్పి లేదా స్వరంలో మార్పు.మింగడంలో ఇబ్బంది లేదా గొంతులో నొప్పి.రక్తంతో కూడిన దగ్గు.నోటి నుండి నిరంతర దుర్వాసన. మీరు ఈ లక్షణాలలో దేనినైనా చాలా కాలంగా గమనిస్తే, దానిని విస్మరించవద్దు.

### వాల్‌నట్స్ డైట్ చేర్చితే..
### ఆ సమస్యలపై దండయాత్ర చేసినట్టే..

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. వాల్‌నట్స్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలిసిందే. ఆరోగ్య నిపుణులు కూడా వాల్‌నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోమని సూచిస్తుంటారు. తాజాగా ఈ విషయాన్ని మరోసారి రుజువు చేశారు స్పెయిన్‌కు చెందిన డి బార్సిలోనా పరిశోధకులు. సుమారు 628 మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రతిరోజూ అరకప్పు వాల్‌నట్స్‌ను తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌కు చెక్‌పెడుతూ గుండె ఆరోగ్యాన్ని బాగు చేస్తుందని పరిశోధనల్లో తేలింది. వాల్‌నట్స్‌ను నిత్యం ఆహారంలో భాగం చేసుకున్న వారిలో కొలస్ట్రాల్ స్థాయిలు 8.5 శాతం తగ్గినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికన్ హార్ట్ అసోషియేషన్ ప్రకారం వాల్‌నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. సాధారణంగా ఇది చేపలలో లభిస్తుంది. ఇది కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో ఎలాంటి గుండె సంబంధిత సమస్యలు రావు. వాల్‌నట్స్ హృదయానికే కాకుండా మెదడు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గర్భిణీలు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల పుట్టబోయే చిన్నారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.

## కొవ్వును కోసిపడేసే దివ్యాస్త్రం..



ఈ గింజలు బరువు తగ్గడంలో ప్రభావవంతంగా ఉంటాయి, ఫైబర్, ఒమేగా-3 లలో సమృద్ధిగా ఉంటాయి. దీంతో ఓ పద్ధతి ప్రకారం తిన్నారంటే కొన్ని రోజుల్లోనే ఊహించని మార్పులు కనిపిస్తాయి. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా.. అనేక రకాల డైట్ టిప్స్, ఆహారాల గురించి వినే ఉంటారు. వీటిని ట్రై చేసి విసిగిపోయారా.. అయితే మీకోసం ఎంతో ప్రయోజనకరమైన ఒక సాధారణ, దేశీయ సూపర్ ఫుడ్‌ను తీసుకొచ్చాం. అవే అవిసె గింజలు. ఇందులో ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న అవిసె గింజలు జీవక్రియను పెంచడమే కాకుండా, కొవ్వును కోసే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. కాల్చిన అవిసె గింజల వినియోగం: అవిసె గింజలను తేలికగా వేయించి పొడిగా చేసి, ప్రతిరోజూ ఒక టీస్పూన్ గోరువెచ్చని నీటితో తీసుకోండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరం కొవ్వు నిల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో అవిసె గింజల నీరు తాగాలి: ఒక టీస్పూన్ అవిసె గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం వడకట్టి ఆ నీటిని తాగాలి. ఇది విషాన్ని తొలగిస్తుంది. జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. స్మూతీ లేదా పెరుగులో కలిపి తినండి: స్మూతీ, పెరుగు లేదా ఓట్స్‌లో అవిసె గింజల పొడిని కలిపి తినండి. ఇది మీకు ఆరోగ్యకరమైన ఫైబర్‌ను ఇస్తుంది. మీరు ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.సరైన పరిమాణంలో తినండి: రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల కంటే ఎక్కువ అవిసె గింజలను తీసుకోకండి. అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, ఉబ్బరం ఏర్పడతాయి. ఇది మీకు మరిన్ని సమస్యలను కలిగిస్తుంది.పచ్చి అవిసె గింజలను నేరుగా నమలకండి: చాలా మంది పచ్చి అవిసె గింజలను నమలడం ద్వారా తింటారు. దీని తొక్క గట్టిగా ఉంటుంది. ఇది సరిగ్గా జీర్ణం కాదు, శరీరంలో కలిసిపోదు. గర్భిణీ స్త్రీలు దీనిని తీసుకోకూడదు: మీరు గర్భవతి అయితే, తల్లిపాలు ఇస్తున్నట్లయితే లేదా ఏదైనా ఔషధం తీసుకుంటుంటే, అవిసె గింజలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. అవిసె గింజలు కొన్ని వైద్య పరిస్థితులలో హార్మోన్ల ప్రభావాలను కలిగి ఉంటాయి.

## అరటి తొక్కల టీతో అద్భుతమైన లాభాలు..!



అరటిపండు ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో దాదాపు అందరికీ తెలుసు. చాలా మంది ఫిట్‌నెస్ ఫ్రీక్స్ అరటిపండ్లను ఎక్కువగా తింటారు. కానీ, అరటి పండు తొక్క కూడా మీకు ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా.? ఈ పండు తొక్కతో తయారుచేసిన టీ జీర్ణక్రియకు, ఆరోగ్యకరమైన చర్మానికి దివ్యౌషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అరటి తొక్కలో విటమిన్ బి6, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలన్నీ శరీరానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అందువల్ల, దాని టీ తాగడం వల్ల అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.అరటి తొక్కలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సెరోటోనిన్ హార్మోన్‌ను పెంచుతుంది. ఇది మానసిక స్థితిని బాగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ టీలో ఉండే మెగ్నీషియం, పొటాషియం కండరాలను సడలించి, మంచి నిద్ర పొందడానికి సహాయపడతాయి. రాత్రి పడుకునే ముందు ఈ టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.అరటి తొక్కలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అధిక మొత్తంలో పొటాషియం ఉండటం వల్ల, ఈ టీ అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ టీలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉండటం వల్ల, ఈ టీ చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. ముడతలను తగ్గిస్తుంది. అరటి టీలో మెగ్నీషియం, మాంగనీస్, రాగి, పొటాషియం, విటమిన్ దీ16 వంటి అంశాలు ఉంటాయి. ఇది జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. డయాబెటిస్ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అరటి తొక్కలో మంచి మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన చర్మానికి అరటి తొక్క టీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అరటి తొక్క టీ తయారు చేయడానికి, తొక్కను కోసి నీటిలో వేసి దాల్చిన చెక్క వేసి, మరిగించి వడకట్టి త్రాగాలి.

## చపాతీ పిండిని ఫ్రిడ్జ్‌లో
## నిల్వ ఉంచి తిరిగి వాడుతున్నారా?



నేటి ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ బిజీ లైఫ్‌ని గడుపుతున్నారు. హడావిడి జీవనశైలి కారణంగా చాలా మంది సాయంత్రం రాత్రివేళలోనే రేపటి కోసం కావాల్సిన అల్పాహారం తయారు చేసుకుంటారు. అదే సమయంలో చాలా మంది రాత్రిపూట పిండిని పిసికి ఫ్రిజ్‌లో ఉంచుతారు. తడిపిన పిండిని ఫ్రిజ్‌లో ఎక్కువసేపు ఉంచడం మంచిది కాదని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చాలా మంది రాత్రంతా పిండిని ఫ్రిజ్‌లో ఉంచుతారు. కానీ ఇది సరైన పద్ధతి కాదని అంటున్నారు. నిజానికి పిండిని పిసికి ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల దానిలోని పోషకాలు నశిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిండిని ముందుగానే తడిపి ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల ఆ పిండి మీద బ్యాక్టీరియా, ఫంగస్ త్వరగా వ్యాపిస్తాయని చెబుతున్నారు. ఇది మన ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఆ పిండితో చేసిన చపాతీలు తినడం వల్ల కొంతమందిలో అలెర్జీలు మొదలవుతాయి. దీర్ఘకాలంలో ఎన్నో సమస్యలు వస్తాయి. వికారం తరచుగా వాంతులు అవ్వడం వంటివి కనిపిస్తూ ఉంటాయి. రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచిన పిండితో చేసిన రోటీ తినడం వల్ల జ్వరం, ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు కూడా వస్తాయని చెబుతున్నారు. పేగుల్లోని మంచి బాక్టీరియాకు హాని కలుగుతుంది. ఇది మీ జీర్ణ వ్యవస్థకు విపరీతమైన ముప్పును తెచ్చిపెడుతుంది. విరేచనాలు పొట్ట ఇన్ఫెక్షన్ వంటివి వచ్చే అవకాశం ఉంటుంది. ఫ్రిజ్‌లో ఉంచిన చపాతీ పిండి త్వరగా పేగు ఇన్ఫెక్షన్‌కు కారణం అవుతుంది. ఈ పేగులలో బ్యాక్టీరియా, మైక్రోబయోటా సమతుల్యత చెదిరిపోవచ్చు. దీనివల్ల మిమ్మల్ని దీర్ఘకాలం పాటు వేధించే సమస్యలు వస్తాయి. కాబట్టి, మీరు పిసికిన పిండిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే, దానిని 2 గంటల్లోపు మాత్రమే వాడండి. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో చుట్టుపక్కల బ్యాక్టీరియా త్వరగా ఆకర్షితులవుతాయి. కాబట్టి ఈ సమయంలో పిండిని ఎక్కువ సేపు ఫ్రిడ్జ్‌లో ఉంచవద్దు. వర్షాకాలంలో మీరు రోటీ తినాలనుకున్నప్పుడల్లా, తాజా పిండితో చేసిన రోటీ తినడం ఉత్తమం. కాబట్టి పిండిని ఎక్కువసేపు నిల్వ చేయకుండా ఫ్రెష్ గా కలిపి చపాతీలు చేసుకోవడం మంచిది. ఇలా చేస్తే చపాతీలు రుచిగా, ఆరోగ్యకరంగా ఉంటాయి.



# వ్యాపారం



## అదానీ పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్న అదానీ..



కంపెనీ గౌతమ్ అదానీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా మార్చింది. ఇప్పుడు ఆయన కంపెనీ రోజువారీ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనరు. ఆయన పాత్ర బోర్డు స్థాయి వ్యూహాత్మక సలహాకే పరిమితం అవుతుంది. బిలియనీర్, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ కీలక నిర్ణయం తీసుకున్నారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్(సెజ్) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని అదానీ పోర్ట్స్ బోర్డు డైరెక్టర్లు మంగళవారం ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించారు. గౌతమ్ అదానీ కంపెనీ కీలక నిర్వహణ పాత్ర నుంచి వైదొలిగారని వెల్లడించారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ అదానీ దేశంలోనే అతిపెద్ద పోర్ట్ నిర్వహణ సంస్థ అయిన అదానీ పోర్ట్స్‌కు ఇకపై నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ నిర్ణయం ఆగస్టు 5 నుంచే అమల్లోకి వస్తుందని కంపెనీ తెలిపింది. ఆయన ఇకపై కంపెనీ చీఫ్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ అంటే మేనేజీరియల్ పర్సనల్‌గా ఉండరు. ఇంతలో బోర్డు కొత్త డైరెక్టర్‌ను కూడా నియమించింది. కంపెనీ గౌతమ్ అదానీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నుండి నాన్-ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా మార్చింది. ఇప్పుడు ఆయన కంపెనీ రోజువారీ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనరు. ఆయన పాత్ర బోర్డు స్థాయి వ్యూహాత్మక సలహాకే పరిమితం అవుతుంది. గౌతమ్ అదానీ ఇకపై కంపెనీ కీలక నిర్వాహక సిబ్బందిగా ఉండరు. దీని అర్థం ఆయన ఇకపై కంపెనీ పరిపాలనా నిర్ణయాలలో భాగం కాలేరు. ఇటీవల పరిణామాల్లో లంచాల ఉల్లంఘన, లంచం ఆరోపణలపై దర్యాప్తు సహా అమెరికా అధికారుల నుంచి చట్టపరమైన ఇబ్బందుల నేపథ్యంలో రోజువారీ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన నిర్ణయించినట్టు సమాచారం.

## భారీగా పెరుగుతున్న బంగారం ధరలు..



బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలను చూస్తే.. 10 గ్రాముల గోల్డ్ చైన్ కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయల. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చుతగ్గులకు లోవుతుంటుంది. ఒక రోజు స్వల్పంగా తగ్గితే మరో రోజు అంతకు రెండు, మూడింతలు పెరుగుతుంది. గతంలో 90 వేల రూపాయల వరకు ఉన్న బంగారం ధరలు.. ఇప్పుడు ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. తగ్గినట్లే తగ్గి భారీగా ఎగబాకుతోంది. తాజాగా ఆగస్టు 6వ తేదీన తులం బంగారం ధర భారీగా పెరిగింది. మంగళవారంతో పోల్చుకుంటే తులం బంగారంపై 900 రూపాయల వరకు పెరిగింది. గత రెండు రోజుల కిందటి ధరను చూస్తే తులంపై ఏకంగా 1500 రూపాయల వరకు పెరిగింది. ఇలా రెండు, మూడు రోజుల ధరలను పరిశీలిస్తే తులంపై దాదాపు 3 వేల రూపాయలకుపైగానే పెరిగింది. ఇలా రోజురోజుకు పెరుగుతూపోతే సామాన్యులకు భారంగా మారనుంది. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,710 ఉంది. అదే 18 గ్రాముల ధర 76,680 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,0,2380 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 93,860 ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02230, రూ.93,710 ఉంది. ఇక కిలో వెండి ధర నిన్నటితో పోల్చుకుంటే 2000 రూపాయల వరకు పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1 లక్ష 15 ఉంది. అయితే బంగారం ధరలు ఆల్ టైం రికార్డు స్థాయిని తాకిన నేపథ్యంలో బంగారు ఆభరణాల ధరలు కూడా భారీగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలను చూస్తే.. 10 గ్రాముల గోల్డ్ చైన్ కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయల పైన ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే భవిష్యత్తులో బంగారం ధరలు ఎలా ఉంటాయి అన్న దానిపైన అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది అని చెప్పవచ్చు. అయితే ఈ ధరల్లో జీఎస్టీ, ఇతర ఛార్జీలు ఉండవు. వాటిని కలిపితే మరింత పెరగనుంది.

## రిజర్వ్ బ్యాంక్ కీలక నిర్ణయం..!



ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటిస్తూ, ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. రెపో రేటులో ఎటువంటి మార్పు చేయలేదని అన్నారు. అంటే ఆర్‌బీఐ రెపో రేటు 5.50 శాతం వద్దే ఉంటుంది. ఊహించినట్లుగానే ఆగస్టు పాలసీ సమావేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ అదే నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడుసార్లు వడ్డీ రేట్లను తగ్గించిన తర్వాత ఈసారి రేటు కోతను స్తంభింపజేయాలని ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయించింది. ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్.. ఈసారి మాత్రం ఆలోచించి అడుగులు వేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీ రేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ట్రంప్ భారతదేశంపై సుంకాలను విధించిన విధానం, సుంకాలను పెంచుతామని బెదిరింపులు చేస్తున్నారు. దీని స్పష్టమైన ప్రభావం విధాన నిర్ణయాలలో కనిపించింది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో ఆర్‌బీఐ ఎంపిసి ఇప్పటికే పాలసీ రేటును ఒక శాతం తగ్గించింది. అదే సమయంలో జూన్ నెలలో వడ్డీ రేట్లలో 0.50 శాతం కోత జరిగింది. ఆ తర్వాత ఆగస్టు పాలసీ సమావేశంలో ఆర్బీఐ వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. ఆర్‌బీఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటిస్తూ, ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. రెపో రేటులో ఎటువంటి మార్పు చేయలేదని అన్నారు. అంటే ఆర్‌బీఐ రెపో రేటు 5.50 శాతం వద్దే ఉంటుంది. ప్రస్తుత సంవత్సరంలో ఆర్‌బీఐ రెపో రేటును 1 శాతం తగ్గించింది. అంతకుముందు, ఆర్‌బీఐ గవర్నర్ ఫిబ్రవరి నెలలో రెపో రేటును 0.25 శాతం తగ్గించారు. ఏప్రిల్ నెలలో కూడా ఆర్‌బీఐ ఎంపిసి వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించింది. జూన్ పాలసీ సమావేశంలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లలో 0.50 శాతం భారీ కోత పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది.

## జియోని వెనక్కి నెట్టేసిన ఎయిర్‌టెల్..!



భారతీ ఎయిర్‌టెల్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. రూ.5,948 కోట్ల నికర లాభంతో, గతేడాదితో పోలిస్తే 43 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఆదాయం రూ. 49,463 కోట్లకు చేరింది, ఇది 28 శాతం పెరుగుదల. ప్రముఖ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ వరకు) అద్భుతమైన ఫలితాలు సాధించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.5,948 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికం కంటే 43 శాతం ఎక్కువ. ఎయిర్‌టెల్ ఏకీకృత ఆదాయం కూడా బలమైన పెరుగుదలతో రూ.49,463 కోట్లకు చేరుకుంది. ఒక సంవత్సరం క్రితం జూన్ 2024 త్రైమాసికంలో ఈ సంఖ్య రూ.38,506 కోట్లు. దీని ప్రకారం.. వార్షిక ప్రాతిపదికన ఆదాయంలో 28 శాతం పెరుగుదల ఉంది. ఏటా మాత్రమే కాదు, కంపెనీ ఫలితాలు త్రైమాసిక ప్రాతిపదికన కూడా మెరుగ్గా ఉన్నాయి. జనవరి-మార్చి 2025 త్రైమాసికంతో పోలిస్తే ఈసారి ఆదాయంలో 3.3 శాతం పెరుగుదల ఉంది. ఈసారి టెలికాం రంగంలో లాభాల పరంగా ఎయిర్‌టెల్ బలమైన వృద్ధిని కనబరిచింది. ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు ఉన్న త్రైమాసికంలో, ఎయిర్‌టెల్ రూ.5,948 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.4,159 కోట్ల లాభం కంటే 43 శాతం ఎక్కువ. ఇక జియో విషయానికి వస్తే.. ఈ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.324.66 కోట్లు. గత సంవత్సరం ఇదే కాలంలో జియో రూ.312.63 కోట్ల లాభం అందుకుంది. జియో లాభం స్వల్పంగా మాత్రమే పెరిగింది. మనం గణాంకాలను పోల్చి చూస్తే, ఈసారి ఎయిర్‌టెల్ లాభంలో జియోను దాదాపు 18.3 రెట్లు వెనుకబడింది. ఈ త్రైమాసికంలో భారతీ ఎయిర్‌టెల్ కూడా ఆదాయాల పరంగా మంచి పనితీరును కనబరిచింది. ఏప్రిల్-జూన్ 2025 సమయంలో కంపెనీ తన వ్యాపారం ద్వారా రూ.49,463 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సంపాదించిన రూ.38,506 కోట్ల కంటే ఇది 28 శాతం ఎక్కువ. త్రైమాసికం-త్రైమాసిక ప్రాతిపదికన కంపెనీ ఆదాయాలు కూడా 3.3 శాతం పెరిగాయి. మరోవైపు ఈ త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ ఆదాయం రూ.612.46 కోట్లుగా ఉంది. గత సంవత్సరం రూ.417.82 కోట్లతో పోలిస్తే ఇది 46.6 శాతం పెరుగుదల. అంటే జియో వృద్ధి శాతం పరంగా కచ్చితంగా వేగంగా ఉంది, కానీ మొత్తం ఆదాయం గురించి మాట్లాడితే, ఎయిర్‌టెల్ స్కేల్ జియో ఫైనాన్షియల్ కంటే దాదాపు 80 రెట్లు పెద్దది. ఎయిర్‌టెల్ ఆదాయాలు భారతదేశానికే పరిమితం కాలేదు.

## డాలర్ ముందు దేశీయ కరెన్సీ వెలవెల



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మునుపెన్నడూ లేని స్థాయికి దిగజారింది. మంగళవారం 22 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ తొలిసారి 87.88 వద్దకు పతనమైంది. ఒకానొక దశలోనైతే 87.95 స్థాయికి పడిపోవడం గమనార్హం. ఇటీవలి ట్రేడింగ్‌లలో కోలుకున్నట్లే కనిపించినా.. తిరిగి చతికిలపడింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్లకు దిగుమతిదారుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడం రూపాయిని ఒక్కసారిగా బలహీనపర్చిందని మార్కెట్ విశ్లేషకులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని చెప్తున్నారు. సోమవారం ట్రేడింగ్‌లోనూ రూపీ విలువ 48 పైసలు పడిపోయిన సంగతి విదితమే. రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను ఆపకపోతే భారత్‌పై మరిన్ని సుంకాలుంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు రూపాయిని ఇంకా ఒత్తిడిలోకి నెట్టాయి. ఇప్పటికే భారత్-అమెరికా ట్రేడ్ డీల్ ఎటూ తేలకపోవడంతో అమెరికాలోకి దిగుమతయ్యే అన్ని భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం సుంకాలను గత వారం ట్రంప్ విధించిన విషయం తెలిసిందే. ఇవి ఈ నెల 7 నుంచి అమల్లోకి రానున్నాయి. అలాగే రష్యాతో వాణిజ్యం దృష్ట్యా జరిమానాలూ ఉంటాయని చెప్పిన సంగతీ విదితమే. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి సుంకాల హెచ్చరికలు చేశారు. భారీ ఎత్తున టారీఫ్‌లను విధిస్తామని పేర్కొన్నారు. రాబోయే 24 గంటల్లో కఠినమైన ప్రకటనలే ఉంటాయని హెచ్చరించారు. ఇది కరెన్సీ మార్కెట్‌లో రూపాయికి నష్టాలను తెచ్చిపెట్టాయి. ఫలితంగా ఇప్పుడు అమెరికాతో భారత్‌కు ట్రేడ్ డీల్ కుదరకపోతే రూపాయి విలువ ఇంకా పడిపోవచ్చన్న ఆందోళనల్ని ఫారెక్స్ ట్రేడర్లు వ్యక్తం చేస్తున్నారు. డాలర్ ముందు రూపాయి బలహీనపడేకొద్దీ దేశంలోకి జరిగే దిగుమతులు భారంగా మారనున్నాయి. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తూత్పత్తులకు డాలర్ల రూపంలోనే చెల్లించాల్సి ఉంటుంది మరి. దీంతో భారతీయ మార్కెట్‌లో వాటన్నింటి ధరలు పెరిగిపోయి ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ముడి చమురు ధరలు విజృంభిస్తాయి. ఇదే జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇన్నాళ్లూ తగ్గిస్తూవస్తున్న వడ్డీరేట్లు తిరిగి పెరగడం ఖాయం. దాంతో రుణ లభ్యత కష్టమై, ఆయా రంగాలు ప్రభావితమవుతాయని, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతి కుంటుపడే ప్రమాదం ఉందని అంటున్నారు.

వార్తాతరంగాలు గురువారం 07 ఆగస్టు 2025

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి...

**ప్రతి ఇంటి పై త్రివర్ణ ప్రతాకాన్ని ఎగురవేయాలి.**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోల్ దాస్ రాము.**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 6( స్కై న్యూస్)** బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హర్ ఘర్ యాత్రను విజయవంతం చేసేందుకు నేటి నుండి పదవ తేదీ లోపు అన్ని మండలాలలో కార్యశాల సమావేశాలను నిర్వహించాలని కార్యక్రమము కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు పోల్ దాస్ రాము కోరారు బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యక్రమ విజయవంతనికి ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతి ఇంటిపై తివర్ణ పతాకాన్ని ఎగురవేసే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. మహనీయుల విగ్రహాలకు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల కేంద్రాలలో జాతీయ జెండాలతో ర్యాలీలను నిర్వహించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని మోర్చాలు కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సీనియర్ నాయకులు యాదగిరి రావు తిరుపతిరెడ్డి కారుకొండ శ్రీనివాస్ గౌడ్ మంతటి బాలస్వామి శివాజీ తదితరులు పాల్గొన్నారు

## విస్తృత సేవలలో వాసవి వనితా క్లబ్ అగ్రభాగం



**నాగర్ కర్నూల్ ఆగస్టు 6 (స్కై న్యూస్)** విస్తృతంగా పేదలకు సహాయ సహకారాలు అందించడంలో వాసవి వనిత క్లబ్ అగ్రభాగంలో నిలుస్తుందని క్లబ్ ల అధ్యక్షులు అర్థం లలితా సాయి కృష్ణ వివరించారు. బుధవారం కోట్ర అక్షయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కోట్ర హేమారాణి బాలాజీ 7 ఆర్థిక సాయం అందించడంతో క్లబ్ ఆధ్వర్యంలో టైలర్ కల్పనా రమేష్ కు ఓవర్లక్ కుట్టు మిషను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ చాట్ ప్రకారం సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రముఖుల పుట్టిన మరియు వివాహపు దినోత్సవాల సందర్భంగా వారి ఆర్థిక సాయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్షయ్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం వైద్య విద్యా కార్యక్రమాల తో పాటు సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని హేమారాణి బాలాజీ దంపతులు తెలిపారు ఈ కార్యక్రమంలో కొట్ర బలరాముడు జయలక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ ను కలిసిన పూరి సురేష్ శెట్టి



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 6 (స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ గారికి శ్రీ వాసవి సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి మర్యాదపూర్వకంగా వారిని కలిసి వారికి భద్రాచలం సీతారాముల కళ్యాణం వస్త్రములు తలంబ్రాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరంల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు కరోనా టైంలో రెండు రాష్ట్రాలలో రెవెన్యూ డిపార్మెంటు పోలీస్ డిపార్మెంట్ జర్నలిస్టులకు మరి ఇతరులకు కృష్ణపట్నం ఆనంద ఏ మందు పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఎగ్జామ్ మెటీరియల్ మరియు పారితోషకము నిత్యవసర సరుకులు చేస్తున్నటువంటి వ్యక్తి అని తెలిపారు. అదేవిధంగా శ్రీ వాసవి సేవా సమితి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి శివ శంకర్ ను అభినందించి నియామక పత్రము లక్ష్మీనారాయణ సార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది త్వరలోనే జరగబోయే ప్రమాణ స్వీకారానికి వారిని ఆహ్వానించడం జరిగినది సానుకూలంగా స్పందించి వస్తానని చెప్పినందుకు డాక్టర్ పూరి సురేష్ శెట్టి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ సాయిరాం వాసు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కరుణ చూపుగా త్రిశూలాలం అర్పణ

**శ్రీ కట్ట పోచమ్మ, కట్ట మైసమ్మ దేవాలయాలకు త్రిశూల బహూకరణ చేసిన నల్లమోని బిక్షపతి**




**షాద్‌నగర్ 6(స్కైన్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ, కట్ట పోచమ్మ దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు నల్లమోని బిక్షపతి అమ్మవార్లకు త్రిశూలాలు బహూకరించారు.అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని నల్లమోని శ్రీధర్ ఆకాంక్షించారు. కాలనీవాసులతో పాటు పొరుగున ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అమ్మవారి దర్శనంతో శాంతి, సౌఖ్యాలు కలుగుతాయని, భక్తుల మనోభావాలకు ఆలయం ఓ శక్తిపీఠంగా మారిందని అన్నారు.ప్రతి అమావాస్యను పురస్కరించుకొని ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జిటి సంతోష్, అందే రాజేష్, అందే జంగరాజ్, నల్లమోని జగన్, నల్లమోని సురేష్, మరియు ఆలయ పూజారి ఫణీంద్ర పంతులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నౌక ప్రొఫెసర్ జయశంకర్

**షాద్ నగర్ జేపీసీ నేతలు జనార్ధన్, కరుణాకర్, బాలరాజ్**

**ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి షాద్ నగర్ జేపీసీ నివాళి**

**జయశంకర్ సార్ కు ఘనంగా నివాళి అర్పించిన విద్యావంతుల వేదిక కన్వీనర్ టీజీ శ్రీనివాస్**



**షాద్నగర్ 6(స్కైన్యూస్):**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా షాద్ నగర్ జేపీసీ చైర్మన్ జనార్ధన్, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, కన్వీనర్ నక్క బాలరాజ్ ల ఆధ్వర్యంలో పలువురు జేపిసి నాయకులు నివాళులర్పించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, పెళ్లి కూడా చేసుకోకుండా తన జీవిత సర్వస్వాన్ని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకే అంకితం చేశారని, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ నిజమైన బిడ్డగా వారు అభివర్ణించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. మలిదశ ఉద్యమ రథసారథిగా ఉద్యమకారులకు వెన్నంటే ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన అవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని అన్నారు. అందుకు తెలంగాణవాదులంతా కంకణబద్ధులై ఉంటారని ఆశిస్తూ.. జోహార్ జయశంకర్ సార్.. జై తెలంగాణ అంటూ జేపీసీ నేతలు నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక కన్వీనర్ టిజి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ కు జన్మనిచ్చిన సొంత గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రభుత్వం ప్రకటించి అక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరసింహులు తిరుమల సత్యం రవీందర్ నాయక్ నర్సింహులు రాములు అర్జున్ కుమార్ మధురాపురం వెంకట్ రెడ్డి, శ్యామ్, అశోక్ ఆర్టీసీ నర్సింలు, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించారు..

# తెలంగాణ రాష్ట్రానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్

**జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 6 షాద్నగర్ (స్కైన్యూస్):**తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాలపట్ల, అసమానతలపట్ల తీవ్రంగా పోరాటం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి ఉద్యమానికి ఊపిరి పోశారని కలెక్టర్ కొనియాడారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశాడన్నారు. అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారని, వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని నూరిపోశారని అయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, బి.సి.వెల్ఫేర్ అధికారి కేషురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశయ సాధనయే నిజమైన నివాళి

**ఉద్యమ జ్వాలలను ప్రగతి పథంలో**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 6( స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర తొలి మలిదశ ఉద్యమంలో సబండ వర్గాలను ఏకం చేసి ఉద్యమ జ్వాలను ప్రగతిపతంలో నిలిపిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నెరవేర్చినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు బుధవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయన జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన శ్వాసగా నిరంతరం శాంతియుత మార్గంలో పోరాటం నిర్వహించడంలో ప్రొఫెసర్ జయశంకర్ క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యమ భావజాలాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లడంలో జన హృదయాలలో ఆయన నిలిచారని ఆయన గుండె చప్పుడు నేటికి వినిపిస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో ప్రజల మనసులలో నిలిచిపోయేలా ఆయన ఎంతో పాత్రను పోషించారని కొనియాడారు. మేధావులు విద్యావంతులు యువత ప్రజలతో అనేక సభలు సమావేశాలు నిర్వహించి ఉద్యమ ఆకాంక్షకు దిశా నిబద్ధత బోధించారని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజీమ్ అలీ అప్సర్ బీసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ అరవింద్ చారి లతోపాటు పలు సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్



**తాసిల్దార్ ఎల్లయ్య**

**చిన్నచింతకుంట ఆగస్టు 6 (స్కై న్యూస్):**చిన్న చింతకుంట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో జయశంకర్ సార్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఈ సందర్భంగా తాసిల్దార్ ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు అన్నారు. తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యాలయ సిబ్బందితో పాటు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టౌన్ సెక్రెటరీ గుర్రం ప్రతాప్, ఎం హరీష్, తదితరులు వారికి నివాళులు అర్పించినారు.

## పోలోజు ప్రదీప్ కుమార్ కు డాక్టరేట్...



**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 6( స్కై న్యూస్):**పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో ఎంబీఏ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడు డా. పోలోజు ప్రదీప్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు.ఏ స్టడీ ఆన్ ట్రేయినింగ్ స్ట్రాటజీస్ విత్ ఈక్విటీ ఆప్షన్స్ టూ మేనేజ్ ప్రైస్ రిస్క్ అనే అంశంపై ఆయన తన పరిశోధన ప్రొఫెసర్ ఆర్. వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిచేశారు.ఈ సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాసులు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు, కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రధానాచార్యులు డా. మార్క్ పోలోనియస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, కుటుంబ సభ్యులు మరియు తన స్వగ్రామమైన రేవల్లి గ్రామ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.డా. ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన పరిశోధన సాఫల్యం పట్ల సంతోషంగా ఉన్నానని, ఇది విద్యారంగంలో మరింత ముందుకెళ్లేందుకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందన్నారు.

# బడుగు జీవుల గుండెల నిండా.. గద్దరన్న ఉద్యమ జెండా..

**కాంగ్రెస్ ఆదివాసి గిరిజన కోఆర్డినేటర్ పి రఘునాయక్**

**గద్దర్ అన్నకు కాంగ్రెస్ నాయకులు, ప్రజాసంఘాల ఘన నివాళులు..**

**నేడు తెలంగాణ గుండె చప్పుడు గద్దర్ వర్ధంతి**



**షాద్నగర్ 6(స్కైన్యూస్):**గద్దర్.. అంటే పేరు కాదు ఓ ఉద్యమం.. మనిషి కాదు.. ఒక చైతన్య గీతం.. ఉద్యమకారుడు కాదు.. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు.. అంటూ కాంగ్రెస్ గిరిజన, ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు ప్రశంసించారు. ప్రజా కవి గద్దర్ రెండవ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ ముందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈనెల 3న ప్రారంభించాల్సిన గద్దర్ విగ్రహావిష్కరణ వాయిదా పడిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ కార్యక్రమానికి రావాల్సి ఉందని, బీసీ గర్జన లాంటి కార్యక్రమాలు ఉన్నందున ఆయన రాలేకపోయారని స్పష్టం చేశారు. త్వరలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రధాన ఒక్కగా పేరుపొందిన గద్దర్ బడుగు వర్గాలకు కూడు,గుడ్డ,ఇల్లు ఉండాలని కోరుతూ తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని కొనియాడారు. తన మాటలను పాటలు గా అమలు ఎంతోమంది యువకుల్లో ఆయన స్ఫూర్తిని నింపారని ప్రశంసించారు. తెలంగాణ సాధించాలని సంకల్పించి ఉద్యమంలో కాలికి గజ్జ కట్టి ఆటపాటలతో చైతన్యం తెచ్చిన మహా నాయకుడు అని అన్నారు. ఈరోజు ఆయన మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరుకున్నారని, కానీ దురదృష్టవశాత్తు అంతలోనే ఆయన దివంగతులయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఆయన చూడలేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికలకు ముందు చివరిసారి రాహుల్ గాంధీని కలిసి ప్రజాపాలన ఎలా ఉండాలన్న విషయాలను ఆయన వివరించారని గుర్తు చేసుకున్నారు. ఆయన లేకపోయినా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఆయన అడుగుజాడల్లో నడుస్తుందని, ప్రజా వ్యతిరేక చర్యలపై పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, మసూద్ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# పోలీస్ స్టేషన్ కు చేరిన టీచర్ల రచ్చ...

**అదిలాబాద్, ఆగస్టు 6:** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాశాఖ వివాదాస్పదంగా మారుతుంది. జిల్లాలో విద్యాశాఖ పరిపాలన తీరుపై విద్యా వర్గాల్లో చర్చ జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ పనితీరులో మార్పు రాకపోగా పరస్పరం ఫిర్యాదులతో పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకోవడం చేరడం విద్యాశాఖకు తీరని మచ్చగా మారుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారి అందులో పని చేసే మరో అధికారి తమను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయడం వివాదాలకు మరింత ఆద్యం పోసింది జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ పనితీరు రెండేళ్ల నుంచి ఏదో ఒక అంశం వివాదాస్పదంగా మారడంతో విద్యార్థుల భవిష్యత్తు విద్య అమలు తీరుపై ప్రభావాన్ని చూపెడుతుంది. గత ఏడాది విద్యా శాఖలో పనిచేసే ఉపాధ్యాయులు బిట్కాయిన్ వ్యాపారంలో చిక్కి ఐదుగురు అరెస్టు వరకు వెళ్లడం రాష్ట్రంలోని చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసింది 756 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు ఉర్దూ మరాఠీ మీడియం పాఠశాలలు ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు సదరు విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో బయట వ్యాపారం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అప్పటి కలెక్టర్ ఉపాధ్యాయులకు ప్రతిరోజు లైన్ లోకేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవలే దాన్ని అమలు చేయకపోవడంతో జిల్లాలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో బడులకు దుమ్మా కొడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి తీరుపై సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతుం ది. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసుకున్నప్పటికీ ఫలితాల్లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. రెండేళ్లుగా పదవ తరగతిలో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలోని ప్రథమ స్థానంలో నిలపగా ఈ విద్యాశా ఖ అధికారి పని తీరు కారణంగా ఆస్థానం 15కు పడిపోయిందని విద్యాశాఖ అధికారులు



పేర్కొంటున్నారుఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికా రులు నిబంధనలకు వ్యతిరేకంగా సర్దుబాటు ప్రక్రియ వారు అనుకున్న వారికి చేసినట్టు చర్చ జరుగుతుంది. కొందరు ఉపాధ్యాయుల సంఘాల నేతల డిమాండ్ ను బట్టి వారికి అనుకూలమైన టీచర్లకు సర్దుబాటులో అవకాశం కల్పించారు కుంటాల మండలంలోని కల్లూరు లో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంగతి తెలిసింది భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాల పంపడంతో వారు పాఠశాలకు తాళం వేశారు నిర్మల్ మండలంలోని తల్విదా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతకు నిర్మల్ పట్టణంలోని కస్బా స్కూలుకు డిప్రెషన్ పై ఓరల్ రూపంలో పంపడంతో ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. జిల్లాలో మొత్తం 138 మందిని విద్యా శాఖ సర్దుబాటు చేయగా కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యాశాఖ దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ఉపాధ్యా యులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మారుమూల పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయులు సర్దుబాట్లు బాగుండా మైదాన ప్రాంత పాఠశాలకు డిప్యూటేషన్ లపై పంపడంపై కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా మండిప డుతున్నాయి. కొన్ని సంఘాల ఉపాధ్యాయుల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు డిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో బాగానే మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ నేతతో గొడవ జరిగి వివాదం ఏర్పడి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. ఉపాధ్యాయ సంఘ నేతపై జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడంతో ఆ నేత తలను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం విద్యాశాఖ గాడి తప్పుతున్నందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు. విద్యాశాఖ అధికారి కూడా కొన్ని విషయాల్లో తాను చెప్పింది విదంగా కొన్ని ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజు డీఈవో కార్యాల యంలో ఏదో ఒక పంచాయతీ నడుస్తుంది. కేజీబీవీ పాఠశాల తనిఖీల్లో కూడా కొందరికి అన్యాయం చేశారని కొందరు తప్పులు చేసిన పట్టించుకోవడంలేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుజిల్లాలో విద్యాశాఖ పనితీరు వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో కావడం తో ఆ ప్రభావం ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులపై ఇటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై పడుతుంది. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద విద్యార్థులకు కావడంతో ప్రభుత్వ పాఠశాల బలోపిత చేసినందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలి. పాఠశాలలో నిరంతరంగా తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అక్కడి లోపాలను గుర్తించినప్పటికీ చర్యలు చేపట్టడంలో కొంత జాప్యం చేయడం వలన విద్యాశాఖలో వివాదాలు రోజురోజుకు వివాదాలు ముదురుతు న్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలి కొందరు ఉపాధ్యాయులు సంఘాల పేరుతో రాజకీయం చేసి విద్యాశాఖను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై దృష్టి సారించి చర్యలకు పూనుకుంటూనే విద్యాశాఖ గాడిలో పడే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న జిల్లా అధికారులతో పాటు కొందరు అధికారు ల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి విద్యా శాఖను గాడిలో పెడితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు. అధికా రులు ఏమి స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారు లు స్మరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తు న్నామని తెలిపారు. తెలంగా ణ రాష్ట్ర ఉద్యమ సమయం లో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందిం చారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డును అప్డేట్ చేయలేదని ఫ్రీ టికెట్ ఇవ్వని కండక్టర్

**భైంసా:** ఆధార్ కార్డును అప్డేట్ చేయలేదని ఆర్టీసీ కండక్టర్ ఫ్రీ టికెట్ ఇవ్వలేదు. దాంతో మహిళలు అరగంట పాటు బస్సును ఆపి గొడవకు దిగారు. భైంసా నుంచి నిజామాబాద్ వెళు న్న ఆర్టీసీ బస్సులో పంచాయతీ చెలరేగింది. ఆధార్ కార్డుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండడంతో కండక్టర్ టికెట్ ఇవ్వలేదు,. దాంతో మహిళలు దేగామ్ గ్రామం వద్ద బస్సును అరగంట పాటు ఆపి గొడవకు దిగారు.

## కోడూరు గురుకుల పాఠశాల విద్యార్థులకు అస్వస్థత...

**నెల్లూరు:** తోటపల్లి గూడూరు మండలం కోడూరు గురుకుల పాఠశాలలో అతిసారంతో 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి వాంతులు విరోచనాలతో తీవ్ర ఇబ్బందులకు గురైయారు,. అయితే విషయాన్ని గురుకుల పాఠశాల ఉద్యోగులు గోప్యంగా ఉంచారు. పదిమంది విద్యార్థులకు తీవ్ర స్వస్థతగా ఉండడంతో నెల్లూరులోని జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు.

# సృష్టి ఫెర్టిలిటీ స్కాంలో మరో మలుపు..

**బ్యాంకు ఖాతాల్లో కోట్ల రూపాయలు**




**హైదరాబాద్:** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పుంజుకుంది. ఈ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు.

**బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్**

ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు.

**IVF పేరుతో మోసం**

ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు IVF చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం.

**అకౌంట్ల పరిశీలన**

నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

## ఆదివాసి దినోత్సవ సభను విజయవంతం చేయండి

**తాండూర్:** ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల తొమ్మిదవ తేదీన తాండూర్ మండలం కిష్టంపేట బస్టాండ్ గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ప్రక్కన గల ప్రాంగణంలో జరగనున్న ఆదివాసి దినోత్సవ సభకు పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి కోరారు. తుడు%శీ% దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండిగ రవీందర్, మండల అధ్యక్షులు కురిసింగ బాబురావు ప్రధాన కార్యదర్శి సమ్మయ్య తెలిపారు. తాండూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరరు.

# మున్సిపల్ జాగా కబ్జా

**జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూమి అన్యక్రాంతం**

**వందకు పైగా షెడ్లు వేసి వ్యాపార సముదాల నిర్వహణ**

**పట్టించుకోని అధికారులు, పాలక వర్గాలు**

**జగిత్యాల:** జిల్లా కేంద్రంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న మున్సిపల్ సర్కారు భూములు కబ్జాకు గురి అవుతున్నాయి , మొదట్లో చిరు వ్యాపారుల ముసుగులో పాగా వేసిన కొందరు క్రమంగా వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా ఏకంగా షెడ్ల నిర్మాణం చేపట్టి కొందరు సొంత వ్యాపారం చేసుకుంటుండగా మరి కొందరు అద్దె ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు , ప్రతి నెల షాప్ విస్తీర్ణం బట్టి రూ 5 వేల నుండి 20 వేల వరకు అద్దె వసూలు చేస్తూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు అక్రమ దారులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు సైతం ఒత్తిళ్లకు తలోంగి అక్రమాల జోలికి వెళ్లడం లేదని విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి మున్సిపల్ , ప్రభుత్వ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు దీంతో ఆయా ప్రభుత్వ శాఖలు భారీ ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**గొల్లపల్లి రోడ్డులో అక్రమంగా వ్యాపార సముదాయాలు**

జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి గొల్లపల్లి రోడ్డులో ఎడమవైపు రోడ్డు పక్కన ఉన్న షెడ్లని అక్రమంగా చేపట్టిన నిర్మాణం లేదన్న ఆరోపణలు ఉన్నాయి వీటి ద్వారా ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుంది మరోవైపు ఇక్కడ తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసుకున్న కొందరు అక్కడి నుంచి కదలడం లేదు టీ స్టాల్ బండ్ల దుకాణాలు కేఫ్ల నిర్వహణను వారు ఇలా చాలామంది చిరు వ్యాపారాలు అక్రమదారులకు ప్రతినెల అద్దె చెల్లిస్తున్నట్లు సమాచారం నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండడం హాస్పిటల్ జోన్ కారణంగా అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఎరుకుగా మరి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు అక్రమంగా వెలిసిన దుకాణాలతో రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు ఆక్రమణకు గురైన దుకాణాలు ఖాళీ చేయడంతో పాటు మరోచోట స్టేట్ వండర్స్ కోసం ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

**మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా..**

జగిత్యాలలోని కొత్త బస్టాండ్ ఇన్ గెట్ కు ఎదురుగా మున్సిపల్ పార్కు స్థలం సైతం కబ్జా కూరల్లో చిక్కుకున్నది ఇక్కడ ఉన్న మున్సిపల్ భూమిలో కొందరు వ్యక్తులు 20 వరకు షెడ్లు వేసి వారి ఆధీనంలో ఉంచుకుంటున్నారు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత భూముల విలువ పెరగడంతో పాటు బస్టాండుకు సమీపముగా ఉండడం వ్యాపారానికి అడ్డాగా కావడంతో కబ్జాదారులు ఆక్రమించుకున్న దుకాణాలను అద్దెకు ఇస్తూ వేల రూపాయలు వసూలు



చేసుకుంటున్నారు,

ఒక సాధారణ వ్యక్తి విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే ధూపత్రాలు లేదంటూ మీటరు ఇవ్వని విద్యుత్ అధికారులు ఆక్రమించిన షెడ్లకు, టేలాలకు ఏ విధంగా అనుమతి ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇక్కడ షాపులు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యక్తులకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతోనే అధికారులు ఆ భూముల జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయికమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మిస్తే భారీగా ఆదాయం జిల్లా కేంద్రంలో మున్సిపల్ భూములతో పాటు ఖాళీగా ఉన్న ఆర్టీసీ ఇతర రెవెన్యూ ,ఎండోమెంట్ ఇతర శాఖల భూములు పై కబ్జాకు గురి అయిన భూములను వెంటనే ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వం ఆక్రమణకు గురైన భూములన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలని ,ప్రజా ధనాన్ని గండి కొడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయొద్దు.. కవిత విసుర్లు

**హైదరాబాద్, ఆగస్టు 6 :** సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు చేశారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయ శంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని స్మరించుకున్నారు ఎమ్మెల్సీ కవిత. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు

# అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి





**: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట ఆగస్టు 6 (స్కైన్యూస్)** జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం.జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు 23 దరఖాస్తులు రాగా వాటిలో వివిధ శాఖల నుండి అనుమతి పొందిన 16 మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి, నర్సింగ్ రావు,జి. మేఘ గాంధీ ఆర్. టి. ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపును కలెక్టర్ సందర్శించారు



**నారాయణపేట ఆగస్టు 6 (స్కైన్యూస్)** ఫిజియోథెరపీని నిర్వహించి ఆరోగ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం నారాయణపేట భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ సేవలు పొందుతున్న దివ్యాంగురాలైన విద్యార్థినీ తండ్రి తో మాట్లాడినారు. ప్రతిరోజు విద్యార్థిని పాఠశాలకు పంపటానికి విద్యార్థి తండ్రి తో సూచించారు. వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు పొందవలసిందిగా సూచించారు. భవిత కేంద్రంలో జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. తొందరగా సివిల్ వర్క్ అ న్నీ కూడా పూర్తి చేయడానికి భవిత కేంద్రంలోని గోడలపైన బొమ్మలు వేయటానికి చర్యలు తీసుకోవాల్సిందిగా డిఇఓ గోవిందరాజు , ఇంజనీర్ రాములు కు సూచించడం జరిగినది.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ధర్నాలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర ఆగస్టు 6 (స్కై న్యూస్):** తెలంగాణ రాష్ట్రలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లు ను కేంద్రం ప్రభుత్వం ఆమోదించాలి అని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అందుకు ఢిల్లీ లో తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి ధర్నా చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్, అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని భావిస్తున్న తరుణంలో బిల్లు కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం జరిగింది. అయినా గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ సోదరి సోదరీమణులందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలు చేయాలని చూసి క్యాబినెట్ ఆమోదించే గవర్నర్ దగ్గరికి పంపడం జరిగింది. కానీ గవర్నర్ ఆమోదం ఇంకా లభించలేదు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజ్, మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ సభ్యులు, బీసీ సంఘాల సభ్యులు అందరూ కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ధర్నా చేయటం జరుగుతుంది. ఆ తర్వాత ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి రాష్ట్రపతి ని కలిసిబీసీ బిల్లు ఆమోదించడానికి సహకరించాలని కోరడం జరుగుతుంది.

## మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**దేవరకద్ర, ఆత్మకూర్ ఆగస్టు 6 (స్కై న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు నూతన చైర్మన్ ఎండి. రహమతుల్లా అధ్యక్షతన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేయడం జరిగిందని. తెలంగాణ ఉద్యమం కోసం ఎంతోమందికి తన జీవితం ప్రేరణగా నిలిచింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ పాద్, తహసిల్దార్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీను , ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పోరాట యోధుడు అయోధ్య మృతి...

**సూర్యాపేట హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి**

**నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు**

**అయోధ్య మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు : సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**





**కొత్తగూడెం ఆగస్టు 6 (స్కై న్యూస్ ) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.అయోధ్య బుధవారం తెల్లవారుజామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాదులో వైద్యం చేయించుకొని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురై అయన మృతిచెందారు, డ్రైవర్ రమేషుకు తీవ్రగాయాలయ్యాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'కు పార్టీ శ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపక్షాల నాయకులు అయోధ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కమ్యూనిస్టు నేతగా ప్రేత్యేక స్తానం సంపాదించుకున్నాడని, జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలిబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి ప్రజలకు యెనలేని సేవలందించారన్నారు. ప్రజా పోరాటాలకు, భూపోరాటాలకు అయోధ్య నాయకత్వం వహించారన్నారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధులమీదుగా భారీ ఊరేగింపుతో విడ్కోలు పలికారు. నివాళిలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, యు.రాహుల్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

# వాళ్లు పిల్లలను తెస్తున్నారు.. వీళ్లు టీచర్లను పంపించేస్తున్నారు..

**డిప్యూటేషన్ల పేరిట గ్రామాలు దాటి పట్టణాలకు పంతుళ్లు**

**గ్రామీణ విద్యార్థులకు తప్పని అవస్థలు..**

**ఫిర్యాదు చేసినా స్పందన లేదని కాంగ్రెస్ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం..**

**రాయికల్ ప్రభుత్వ పాఠశాల దుస్థితి పై తీవ్ర అసహనం**






**షాద్నగర్ 6(స్కైన్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలని గ్రామీణ నాయకులు ప్రైవేటు పాఠశాలలను వద్దని మరీ సర్కారు బడులకు పిల్లలను తెస్తున్నారు.. కానీ విద్యాశాఖ అధికారులు డిప్యూటేషన్ల పేరిట ఉన్న టీచర్లను వేరే ప్రాంతాలకు తరీమేస్తున్నారు.. దీనితో ఉపాధ్యాయులు పైరవీల ద్వారా పట్టణాలకు వెళ్లిపోతుంటే, గ్రామీణ బడులలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించడం లేదని షాద్ నగర్ కాంగ్రెస్ యువ నేత "రాయికల్ శ్రీనివాస్" ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం రాయికల్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 230 మంది విద్యార్థులు ఉన్నారనీ శ్రీనివాస్ వివరించారు. ఇక్కడ 14 మంది ఉపాధ్యాయులు వారికి పాఠాలు చెప్తున్నారు. నిజానికి ఈ సంఖ్య సరిపోదు. అయినప్పటికీ తాజా డిప్యూటేషన్ లో భాగంగా ఇక్కడి నుంచి 5 మంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ మీద పంపిస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు గణిత ఉపాధ్యాయులు ఉండగా వీరిలో ఒకరు పదోన్నతి పై వెళ్ళిపోయారనీ ఇంకొకరిని తాజాగా డిప్యూటేషన్ మీద ఎలికట్టకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మిగిలిన 8 మంది ఉపాధ్యాయుల్లో ఒకరు హెచ్ఎం కాగా, ఇంకొకరు పిఇటి. పరిస్థితి ఇలా ఉంటే విద్యార్థి చదువు ఎలా ముందుకు సాగుతుందని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాధికారికి కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ స్పందనలేదని అన్నారు. డిప్యూటేషన్లతో తమకు సంబంధం లేదని స్థానిక అధికారులు చెబుతున్నారని మరి పై అధికారులు ఎమ్మెల్యే నిర్ణయాలకు వారి ఆదేశాలను ఇలా భే ఖాతరు చేస్తారని శ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు మాన్పించి సమీప మోతి ఘనపూర్ గ్రామం నుంచి కూడా రాయికల్ కు విద్యార్థులను తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే ప్రభుత్వం చెప్పినట్లుగా చదువులు ఎలా ముందుకు సాగుతాయని ఆయన అన్నారు. అధికారులు ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని రాయికల్ జడ్పీహెచ్ఎస్ లో ఉపాధ్యాయులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే సంబంధిత విద్యాశాఖ అధికారుల కార్యాలయాలను గ్రామస్తులతో సహా ముట్టడిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దిద్దల్ కృష్ణయ్య, ఎర్రోళ్ల యాదయ్య, మహమ్మద్ సమద్, బంగాళకాడి శీను, డీజే వేణు, డిజె శ్రీకాంత్, బాలు, సత్యం, సందీప్, వినయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్..

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట ఆగస్టు 6 (స్కైన్యూస్)** బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి. సి. వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్. సి వెల్ఫేర్ అధికారి ఉమాపతి,డి. పి. ఆర్. ఓ. రషీద్, సి పి. ఓ. యోగానంద్,డి. వై. ఎస్. ఓ. వెంకటేష్,వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఈశ్వర్ రెడ్డి, అధికారులు ఎ. ఓ. జయసుధ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో రక్షా బంధన్

**నారాయణపేట ఆగస్టు 6 (స్కైన్యూస్)** అహింసను పారదోలి ప్రజల్లో సోదరభావాన్ని నింపేందుకు రక్షా బంధన్ ఎంతగానో దోహదపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట శాఖ కార్యాలయంలో రక్షాబంధన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ను పురస్కరించుకొని అనాథ పిల్లలు, వివిధ నేరాలు చేసి జైళ్లల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు రాఖీలు కడుపు వారిలో పరివర్తన తీసుకువచ్చేందుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు నిర్వాహకులు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో బెహన్ బీకే.మహాదేవి, బీకే.జయ, బీకే.అనసూయ, ఆత్మీయులు బీకే.నరేందర్, బీకే.వెంకటేష్, రాఘునాథ్, ప్రభులింగం, బీకే.ప్రీతి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సల్ల వెంకటేష్, నర్సింహనాయుడు, శివరాజ్, నర్సింహ, ఎం.సంతోష్, జె.కె.అనిల్, కృష్ణయాదవ్, వై.సంతోష్, ఎం.నందుకుమార్, రాజప్ప గౌడ్, అశోక్, నర్సింహ, రుద్రారెడ్డి, చామకూర నగేష్, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ లో ప్రొ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం ఆగస్ట్ 6( స్కై న్యూస్):**సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద తేదీ 2025 ఆగస్ట్ 6 న తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ? జయశంకర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. జీఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరక్టర్(పి%ద%పి) కే.వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సంధర్భముగా డైరక్టర్(పి%ద%పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ తొలి ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంత కర్త అయిన ప్రొ%××% కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ కార్యలయం లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రొ%××% కొత్తపల్లి జయశంకర్ ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డి పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు.. నీళ్ళు, నిధుల సిద్ధాంతముగా రూపొందించుకొని



ప్రజలను చైతన్య పరచి జీవితాంతం వరకు తెలంగాణ ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ప్రొ%××% కొత్తపల్లి జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కొరకు ఏవిధముగా శ్రమించారో అదే విధముగా ప్రతీ ఉద్యోగి సంస్థ అభివృద్ధి కొరకు స్వచందంగా పాటుపడాలని కోరారు. అనంతరం తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ముఖ్య అతిధులు, జనరల్ మేనేజర్లు,శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో ఘన నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమములో డైరక్టర్(పి%ద%పి)కే.వెంకటేశ్వర్లుతో పాటు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం( ఐఎన్టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జీఎం(సిపిపి) ఏ.మనోహర్, జీఎం( డబల్యూఎస్%ద%ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, జీఎం(ఈ%ద%ఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు జీఎం(స్టోర్స్) పి.ఎలిషా, జీఎం(పర్సనల్) ఐఆర్ %ద% పిఎం శ్రీమతి కవితా నాయుడు, జీఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు, జీఎం(ఆర్%ద%డి) ఎం.కనకయ్య, జీఎం(పర్చేస్) బి.శ్రీనివాస రావు, జీఎం(టెక్నికల్ సర్వీస్) పి.మురళీ కృష్ణ, జీఎం(బిడి) వి.రాందాసు, జీఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, జీఎం(ఐ%ద%పిఎం) ఎం.శ్రీహరి, డిజీఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం ఆగస్టు 6 (స్కై న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు కాంగ్రెస్ డ్రామా

**మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం**

**చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర కేబినేట్ లో రిజర్వేషన్లు అమలు చేయాలి**

**జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్**

**నారాయణపేట ఆగస్టు 6 ( స్కై న్యూస్ ):**అమలుకు సాధ్యం కానీ 42 శాతం బిసి రిజర్వేషన్లు కేవలం కాంగ్రెస్ డ్రామా అని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అన్నారు.బుధవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కెంచే శ్రీనివాసులు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మండల మాజీ అధ్యక్షుడు సాయిబన్న తో కలిసి మాట్లాడుతు బిసిల పట్ల కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి లేదని ముఖ్యంగా మైనార్టీ ముస్లింలపై అసలే చిత్తశుద్ధి లేదని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ బిసిలను





మోసం చేస్తున్నదని అన్నారు.43 శాతం బిసి రిజ ర్వేషన్లు అని చెప్పి అందు లో స్పష్టంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని పేర్కొనడం చూస్తే కాంగ్రెస్ కు బిసిల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నా రు.12 శాతం ఉన్న ముస్లింల కు 10 శాతం రిజర్వేషన్లు 80 శాతం ఉన్న బిసిలకు 32 శాతం రిజర్వేషన్లు ఇస్తామ నడం ఎవరిని సంతూ ష్టికటిం చడానికి అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఏనాడూ దేశ ప్రధానిని బిసి నీ చేయలేదనీ ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క బిసిని ముఖ్యమంత్రిని చేయలేదనీ గుర్తు చేశారు.కానీ బిజెపి బిసి నాయకుడు నరేంద్ర మోడీ నీ దేశ ప్రధానినీ చేసిందనీ ఒక ముస్లిం అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిని చేసిందనీ కేంద్ర కేబినెట్ లో అగ్ర బాగం బిసి,దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత బిజేపిది అని అన్నారు.42 శాతం బిసి రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తామన్న రిజర్వేష్ల ను తొలగిస్తే మద్దతు ఇచ్చేందుకు బిజెపి సిద్దంగా ఉందని అన్నారు.కానీ దొంగాటకం ఆడుతూ బిజెపి రిజర్వేషన్లు అడ్డుకుంటుందనీ నెపం నెట్టినా ప్రజలు విశ్వసించరనీ అన్నారు.కాంగ్రెస్ కుటిల నీతిని బిసిలు,ముస్లింలు గుర్తించారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.

# జిల్లా కేంద్రంలో సఖి కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట ఆగస్టు 6 (స్కై న్యూస్)** బాధితులకు సఖి కేంద్రం అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రం లో ఉన్న సఖి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్ లను పరిశీలించారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన



న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం చేయాలని సఖీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకులు పాల్గొన్నారు.

# జయశంకర్ గొప్పవ్యక్తి

**జోగులాంబ గద్వాల, ఆగష్ట6 (స్కై న్యూస్):**తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్



జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక, తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ,రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నిర్మాణం వెనుక ఉన్న శక్తి అయిన జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నుషిత, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

**డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ**

**షాద్నగర్ 6(స్కైన్యూస్):**ఈనెల ఆగస్టు 11 వ తారీకు న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము గురించి ఫరూక్నగర్ మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రధానోపాధ్యాయులకు మరియు అంగన్వాడి సూపర్వైజర్లకు డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ శిక్షణ కార్యక్రమము , షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ నులిపురుగులు అనేవి మానవులలో ప్రేగుల నుండి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెంది పరాన జీవులు అని, ఇవి మూడు రకాలు అని. 1). ఎలిక పాములు 2).నులిపురుగులు 3) కొంకి పురుగులు అని చెప్పారు.నులిపురుగులు పిల్లలు ఆరు బయట వట్టికాలతో ఆడుకొనుటవలన, చేతులు కడుక్కోకుండా ఆహారము భుజించుటవలన, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట వలన, మరియు అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం వలన సంక్రమిస్తాయని జే. శ్రీనివాసులు తెలియజేశారు. నులిపురుగులు పిల్లల కడుపులో ఉండడం వలన రక్తహీనత, పోషకాలలోపం, ఆకలి లేకపోవుట, బలహీనత మరియు



ఆందోళన, కడుపునొప్పి, వికారము, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారికి ఆల్బెండజోల్ మాత్ర మింగించినట్లైతే, పిల్లల్లో రక్తహీనతను నియంత్రిస్తుంది అని, పోషకాల గ్రహతను మెరుగుపరుస్తుందని, వీటి వలన పిల్లల్లో ఏకాగ్రత, విద్యను నేర్చుకోగల సామర్థ్యం ను , పని సామర్థ్యాన్ని పెంచుతుందని, పర్యావరణంలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందని జె.శ్రీనివాసులు తెలియజేశారు. తదుపరి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఆగస్టు 11 వ తారీఖున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో మరియు కాలేజీలోని 1 నుండి 19 వయసు గల విద్యార్థులందరికీ ఆల్బెండెడ్ జోల్ టాబ్లెట్ల ను మింగించాలని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరముల విద్యార్థులకు ఆఫ్ టాబ్లెట్ క్రష్ చేసి వాటర్ లో కలిపి తాపాలని చెప్పారు, 2 నుండి 3 సంవత్సరముల విద్యార్థులకు ఒక టాబ్లెట్ పౌడర్ చేసి వాటర్ లో కలిపి తాపాలని తెలియజేశారు. 4 నుండి 19 సంవత్సరం గల విద్యార్థులకు ఒక ఆల్బెండజోల్ టాబ్లెట్ ను నమిలి మింగమనీ చెప్పాలని తెలియజేశారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను ఒకేరోజు అన్ని స్కూళ్లలోని విద్యార్థులకు మింగించడం వలన ఈ నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని అరికట్టవచ్చని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి జాతీయ నులిపురుగుల కార్యక్రమంలో విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, బూర్గుల వైద్య అధికారి డాక్టర్ రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, అమృత, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, లింగం రవికుమార్ మరియు ఫరూక్ నగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్ల యొక్క ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి







**నారాయణపేట ఆగస్టు 6 (స్కైన్యూస్)** విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపల్ డాక్టర్, మెర్సీ వసంత అన్నారు. బుధవారం స్థానిక చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలు భాగస్వాములై తమవంతుగా దేశం కోసం పాటుపడాలని వారు కోరారు. కళాశాలలో 4 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయని అన్నారు. బిఏ ,బీకాం, బీఎస్సీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా చేరి గ్రామీణ ప్రాంతంలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకొని ప్రజలలో అవగాహన తీసుకొచ్చేందుకు తమ వంతు పాత్రను పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి రంగారెడ్డి, ఏ భాస్కర్ రెడ్డి ,జి శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్, సెఫిక్ హైమద్ ,బి కృష్ణారెడ్డి ,నిర్మల సంగీత తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమం

**పూజ కార్యక్రమాలు నిర్వహించిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి**

**అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు**

**ధన్యవాదాలు తెలియజేసిన షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు**

**షాద్ నగర్ 6(స్కైన్యూస్ )**కోర్ట్ కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులతో కోర్టు కాంప్లెక్స్ మరింత శోభాయమానంగా మారనుంది. షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు నిర్మాణం కొరకై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సంప్రదించగా న్యాయవాదుల కోరికపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి తక్కువ కాలంలో మున్సిపల్ నిధులు కేటాయింప చేయించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రోత్సాహం అందించారు. మున్సిపల్ నిధులు కేటాయించడంతో కోర్టు కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మరియు జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవీలు హాజరయ్యి పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు సమర్పించి సిసి రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. న్యాయవాదులు అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వెంటనే అధికారులతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడానికి పూర్తి సహకారం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, శ్రీనివాస్ రెడ్డిలతో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కోర్టు కాంప్లెక్స్ లో బహుళ అంతస్తు నిర్మాణం కొరకై 8 కోట్ల రూపాయల అనుమతులకు కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కూడా న్యావదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన కార్యక్రమాలతో కోర్టు కాంప్లెక్స్ నూతన శోభను





సంతరించుకొని ఉంది. కక్షిదారులకు అనుగుణంగా కోర్టు కాంప్లెక్స్ మారని ఉండడంతో అటు కోర్టు సిబ్బంది, ఇటుక కక్షిదారులు, మరొకవైపు న్యాయవాదులు సమిష్టిగా హర్షం వ్యక్తం చేస్తున్నారు..

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137